జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
ఆదివారం, మార్చి 31 2024 పేజీలు : 8




# డ్రగ్స్ మహమ్మారిని తరిమి కొడదాం

### జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చుకుందాం : జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

### మండేపల్లిలో యాంటీ డ్రగ్స్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేత

సిరిసిల్ల టౌన్: మార్చి 30(ప్రజా జ్యోతి): నేటి యువత రాన్ని డ్రగ్స్ కు దూరంగా ,చెడు వ్యాసనాలు విడి ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాల వైపు యువత ఆక ట్టుకునేల తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం ఇండియా, టీడిఎఫ్ కెనడా సంయుక్తంగా డ్రగ్స్ అవేర్నెస్ కోసం యువతకు క్రికెట్ పోటీలను, సాంస్కృతిక కార్యక్రమా లను నిర్వహిచడం అభినందనీయం అని జిల్లా ఎస్పీ అన్నారు.తెలంగాణను డ్రగ్స్ ఫ్రీ రాష్ట్రంగా మార్చే కార్య క్రమంలో భాగంగా యువతలో డ్రగ్స్ మహమ్మారిపై అవగాహన కల్పించేందుకు రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం మండేపల్లి గ్రామంలో తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం (టీడీఎఫ్) ఆధ్వర్యంలో గ్రామీణ యువతలో అవగాహన కోసం యాంటీ-డ్రగ్స్ అవగాహన క్రికెట్ టోర్నమెంట్"ను నిర్వహించారు.శనివారం నిర్వహించిన టోర్నమెంట్ ఫైనల్స్ మ్యాచ్ లో రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్మడ్ రిజర్వ్ పోలీస్ టీమ్, అంకుశాపూర్ క్రికెట్ టీమ్ లు పోటీ పడగా ఆర్మడ్ రిజర్వ్ టీమ్ విన్నర్ గా, అంకుశ పూర్ రన్నర్ గా నిలిచారు.ఫైనల్ మ్యాచ్ కి ముఖ్య అతిధి హాజరైన జిల్లా ఎస్పీ గెలిచిన వారికి సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్ నగదు బహుమతులు అందజే శారు.ఈ సందర్భంగా మిగతా 2లో..

# మూడు తరాలుగా వీళ్లేనా!

- ప్రాంతేతరుల కుటుంబ పాలన ఇంకా పెద్దపల్లి పార్లమెంటులో ఎన్నాళ్లు...
- 40 సంవత్సరాలకు పైగా కాక కుటుంబం అధికారంలో ఉండి పెద్దపల్లి పార్లమెంట్ కు చేసిందేమీ లేదు
- మాదిగ, మాల, నేతకాని మహార్ సమాజానికి ఇదే సరైన సమయం
- స్థానికేతర కాక కుటుంబాన్ని పెద్దపల్లి పార్లమెంట్ నుండి తరిమేయాలి
- నేతకాని మహర్ హక్కుల పరిరక్షణ సంఘం జాతీయ స్టీరింగ్ కమిటీ చైర్మన్ బండారి కనకయ్య


2లో..



# కొనుగోళ్లలో ఇబ్బందులు లేకుండా చూడాలి

- మిల్లర్ల సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకు వెళ్తా
- జిల్లాలో 341 కొనుగోలు కేంద్రాలకు ఇన్చార్జిల ఏర్పాటు
- రైస్ మిల్లర్ల సమస్యలపై సహాయ సహకారాలను అందిస్తా
- జిల్లా కలెక్టర్ పమేల సత్పతి

కరీంనగర్, మార్చి 30, (ప్రజాజ్యోతి): శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వానాకాలం రబీ కొనుగోలుపై మిల్లర్లు, సివిల్ సప్లై అధి కారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు ధాన్యం కొనుగోలులో ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాలేదని, ఇకపై కూడా అదే విధంగా కొనుగోలు జరిగేలా మిల్లర్లు సహకరించాలని కలెక్టర్ కోరారు. ధాన్యం కొనుగోలులో ఖచ్చితంగా ఎఫ్.ఏ.క్యు. ప్రమాణాలను పాటిం చాలని తెలిపారు. కాప్రా పురుగువల్ మిగతా 2లో..

# మోడీ నేతృత్వంలో అవినీతి పరిపాలన

**కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**


2లో..





### నెలలు గడుస్తున్న

# పూర్తికాని వంతెన

### గ్రామీణ ప్రజలు అవస్థలు

### ప్రమాదాలు జరుగుతున్నా పట్టింపు కరువు

రాయికల్, మార్చి 30, (ప్రజాజ్యోతి): నిత్యం రద్దీగా రాయికల్ మండలంలోని అత్యధిక గ్రామాల ప్రజలు రాకపోకలు సాగించే ఈ వంతెన రోడ్డు గతుకులుగా మారి,గుంతలు తయారవ్వటం,దానిపై ద్విచక్ర వాహనాల మీద వెళ్ళడంతో గర్భిణీ స్త్రీలు,వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అంతేకా కుండా ఈ రోడ్లపై ఆటోలో, బస్సుల్లో ప్రయాణించడం కూడా నరకం కనిపిస్తు న్నదని మహిళలు, ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అట్టి రోడ్లపై ప్రయాణం చేయడం వల్ల తరచూ వాహనాల మీద నుండి జారి పడటం, గాయాల పాలై,అలాగే ప్రజలకు నడుము నొప్పి వంటి రోగాలు రావడంతో ప్రజలు ఆస్పత్రుల పాలై వేలు ఖర్చు చేసుకుంటున్నామని ప్రజలు వాపోతున్నారు.

**నాణ్యత లోపం..**

**అసంపూర్తి పనులు..!**

ప్రభుత్వాలు ప్రజల సౌకర్యార్థం సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఉంటే కాంట్రాక్టర్ల కక్కుర్తి అధికారుల నిర్లక్ష్య ధోరణి ప్రజలకు శాపంగా మారిందన డానికి ఈ వంతెన రోడ్లు సాక్షాత్కారమి స్తున్నాయని అఖిలపక్ష నాయకులు ఆరో పిస్తున్నారు. నెలలు గడుస్తున్న,వంతెన రోడ్ల మరమ్మత్తులు చేపట్టకపోవడం శోచనీయమని, పాలకులే ఆదేశించిన గుత్తేదారులు పట్టించుకోకపోవడం,అధి కారులు మిగతా 2లో..

## నెలలు గడుస్తున్న పూర్తికాని వంతెన



మొదటిపేజీ తరువాయి..

అలసత్వం వహించడం శోచనీయం. రెండు వంతెనల పై సరైన నిర్మాణం చేపట్టకపోవడంతో వాటిపైన స్టీల్ సలాకలు తేలడం, అలాగే గతకులుగా మారడంతో ప్రజలు నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు. అంతేకాకుండా వంతెనకు ఇరువైపులా గుంతలు పడి ప్రమాదాలకు నిలయాలుగా మారిన గుత్తేదారులు పట్టించుకోకపోవడం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే స్పందించి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకొని,పట్టించుకోని అధికారులకు సైతం శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని, చారి తగతిన ఈ గతుకుల రోడ్లను అతుకులు లేకుండా చేసి ప్రజలకు రాకపోకలు సజావుగా సాగేలా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## డ్రగ్స్ మహమ్మారిని తరిమి కొడదాం



మొదటిపేజీ తరువాయి..

ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ..డ్రగ్స్ మూలంగా సమాజంలో జరుగుతున్న దుష్పరిణామాలను వివరిస్తూ మాధక ద్రవ్యాల లను తరిమి కొట్టడానికి జిల్లాలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వివిధ రకాల అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని,యువత కూడా మాధకద్రవ్యాలకు దూరంగా ఉంటూ మాధకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని యువతకు పిలుపునిచ్చారు ."యాంటి డ్రగ్ సోల్జర్ "యాప్ ను పోలీస్ శాఖ విడుదల చేసిన క్యూ ఆర్ కోడ్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవాలని, యువత తాము డ్రగ్స్ తీసుకోవద్దని ఎవరైనా తీసుకున్నట్లు తెలిస్తే యాప్ ద్వారా పోలీస్ శాఖకు సమాచారం ఇవ్వాలనీ కోరారు.యువత డ్రగ్స్ కి దూరంగా ఉండాలని, డ్రగ్స్ సంబందించిన సమాచారాన్ని తెలంగాణ స్టేట్ యాంటీ నార్కొటిక్ బ్యూరో నెంబర్ 8712671111 పోన్ ద్వారా తెలియజేయాలని కోరారు.

**అనంతరం టీడీఎఫ్ ఇండియా అధ్యక్షుడు మట్టా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..**

టీఎస్-ఎన్ఏబి డైరెక్టర్ సందీప్ శాండిల్య, సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్ చొరవతో జిల్లాలో యాంటీ-డ్రగ్స్ అవగాహన క్రికెట్ టోర్నమెంట్"ను నిర్వహించాడం జరిగిందన్నారు. క్రికెట్ టోర్నమెంట్ టీడీఎఫ్ "ఆరోగ్యసేవ" ఆరోగ్య సేవా ప్రాజెక్ట్‌లో భాగం, ఇది మాదకద్రవ్యాల రహిత తెలంగాణను రూపొందించడానికి కృషి చేస్తుందన్నారు. టీడీఎఫ్ కెనడాకు ప్రాతినిధ్యం వహి స్తున్న విక్రమ్ మాట్లాడుతూ.. క్రీడలు, సాంస్కృతిక కార్యకలాపాలు వంటి ఆరోగ్యకరమైన, నిర్మాణాత్మక కార్యకలాపాలలో యువత నిమగ్నం చేయడం ద్వారా డ్రగ్స్‌కు దూరంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.టీడీఎఫ్ ఇండియా ప్రెసిడెంట్ మట్టా రాజేశ్వర్ రెడ్డి మట్లడుతు... ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించేందుకు సంస్థ కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్పీ రాహుల్ రెడ్డి, అధనపు ఎస్పీ చంద్రయ్య,రూరల్ సిఐ సదన్ కుమార్, ఆర్.ఐ యాదగిరి, ఎస్సై సుధాకర్, టీడిఎఫ్ యూఎస్ఏ పాస్ట్ ప్రెసిడెంట్ మురళి చింతల్పని, టీడిఎఫ్ యూఎస్ఏ బోర్డు మెంబర్స్ శ్రీనివాస్ గిలిపిల్లి, టీడిఎఫ్ ఇండియా జనరల్ సెక్రెటరీ వినీల్, ప్రతినిదులు చందు, చింటు, జిల్లాలోని వివిధ గ్రామాల క్రీడాకారులు, యువత పాల్గొన్నారు.



# మోడీ నేతృత్వంలో అవినీతి పరిపాలన

కరీంనగర్, మార్చి 30, (ప్రజాజ్యోతి): సార్వత్రిక ఎన్నికల వేళ రూ.1,823 కోట్లు చెల్లించాలంటూ ఆదాయ పన్ను విభాగం నుంచి నోటీసులు రావడం, ఈ కీలక సమయంలో తమ పార్టీని ఆర్థికంగా కుంగదీసేందుకు భాజపా చేస్తున్న ప్రయత్నాలను ఖండిస్తూ ఎన్నికలు జరగనున్న అత్యంత కీలక సమయంలో ఐటీ శాఖను తమపై ప్రయోగించి ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఇప్పటికే రూ.135 కోట్లు తమ ఖాతా నుంచి బలవంతంగా తీసుకుని తాజాగా మరో 1,823.08 కోట్లు చెల్లించాలంటూ నిన్న ఐటీ శాఖ నోటీసులు ఇవ్వడంపై అఖిల భారత కాంగ్రెస్ కమిటీ దేశవ్యాప్త నిరసనలకు పిలుపు నిచ్చింది. ఈ మేరకు నేడు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నగరంలోని ఇందిరా చౌక్ లో చేపట్టిన నిరసన కార్యక్రమానికి కరీంనగర్ డిసిసి అధ్యక్షులు, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్.కవ్వంపల్లి సత్యనారాయణ, నగర కాంగ్రెస్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్ తో పాటు పలువురు నాయకులు హాజరై రోడ్డుపై బైఠాయించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ త్వరలో జరగనున్న లోక్సభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీని ఆర్థికంగా కృంగదీయాలని కుట్రలో భాగంగానే కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఐటీ విభాగం నుండి కాంగ్రెస్ పార్టీకి 1800 కోట్ల రూపాయలు కట్టాలని నోటీసులు జారీ చేయడం జరిగింది. నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశంలో అవినీతి పరిపాలన కొనసాగుతుంది, ఎలక్టోరల్ బాండ్స్ రూపంలో వేల కోట్ల రూపాయలు స్వీకరించిన బిజెపి వాటికి బదులుగా క్విడ్ ప్రోకో పద్ధతిలో ఆ సంస్థలకు ఏ విధంగా లాభం చేసిందో ఏ విధంగా ఆయా సంస్థలు వ్యక్తులపై ఉన్న కేసులను ఎత్తివేసినారో అన్న వాస్తవాలను ప్రజలు గమనిస్తున్నారు. గతంలో అవినీతిని అంతమొందిస్తామని, నల్లధనాన్ని తీసుకువచ్చి ప్రతి పేద వాడి అకౌంట్లో 15 లక్షల రూపాయలు జమ చేస్తామని, ధరలు ఆకాశాన్ని అంటాయని వాటిని సామాన్యులకు అందుబాటులో ఉంచుతామని ఎన్నికల వాగ్దానాలు చేసి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ఇప్పుడు తమ పరిపాలనలో నిత్యవసరాలు ధరలు ఆకాశాన్ని అంటుతున్నప్పటికీ






వాటి విషయంలో శ్రద్ధ చూపకుండా ఎన్నికలకు ముందు ప్రజల దృష్టి మరల్చడానికి రామ జపం చేయడం, గుళ్ళు, మసీదులు అంటూ మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ప్రజల మధ్య ఉన్న ఐకమత్యాన్ని దెబ్బతీసే విధంగా ప్రసంగాలు చేస్తూ తమను ప్రశ్నించిన వారిపై కేంద్ర దర్యాప్తు సంస్థలైన ఈడీ, సీబీఐల ద్వారా దాడులు చేపించి వారిని లొంగదీసుకోవడం లేదా భయభ్రాంతులకు గురిచేయడం బిజెపి ప్రభుత్వ పాలనలో ఒక భాగం అయిపోయింది.

రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా చేపట్టిన భారత్ జోడో యాత్ర, న్యాయ్ యాత్రతో ప్రజలకు చేరువైన కాంగ్రెస్ పార్టీని, రోజురోజుకు కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక ఈ విధంగా కాంగ్రెస్ పార్టీని ఆర్థికంగా దెబ్బతీసే కుట్రలో భాగంగా నరేంద్ర మోడీ చేస్తున్న ప్రయత్నాలకు కాంగ్రెస్ పార్టీ భయపడదని, నికార్సైన కార్యకర్తలతో దేశవ్యాప్తంగా పటిష్టంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ, దేశ ప్రజల ఆశీర్వాదంతో రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో అధికారంలోకి రావడం ఖాయమని, కాంగ్రెస్ పార్టీని ఖతం చేయాలనుకున్న నరేంద్ర మోడీ లాంటి నాయకులు ఎంతోమంది చరిత్రలో కనుమరుగైపోయారని ఇకనైనా కాంగ్రెస్ పార్టీపై ఐటి అధికారుల చర్యలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

అనంతరం సయ్యద్ అఖీల్ పార్థివ దేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గుండెపోటుతో అకాల మరణం చెందిన కరీంనగర్ పట్టణ కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అఖీల్ పార్థీవ దేహానికి కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్.కవ్వంపల్లి సత్యనారాయణ నివాళులర్పించారు. మైనారిటీ నేతగా అతి తక్కువ కాలంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకత్వం ఆశీస్సులు పొందిన సయ్యద్ అఖిల్ కాంగ్రెస్ పార్టీలో ఒక బాధ్యత గల నాయకునిగా వ్యవహరించినారని, మైనారిటీల సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన నేతగా గుర్తింపు పొందిన సయ్యద్ అఖిల్ అకాల మరణం చెందడం పట్ల కాంగ్రెస్ పార్టీ పక్షాన సంతాపాన్ని తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమాలలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చర్ల పద్మ, రహమతు హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మునిగంటి అనిల్ ,శ్రావణ్ నాయక్, కొరివి అరుణ్ కుమార్, మడుపు మోహన్, తాళ్లపల్లి సంపత్ గౌడ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,రామిడి రాజిరెడ్డి, నిహాల్, విక్టర్, రామిడి తిరుపతి, మామిడి అనిల్ కుమార్, సలీముద్దీన్, పులి కృష్ణ, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, సొల్లు బాబు, కామ్ రెడ్డి రామ్ రెడ్డి, పంజాల స్వామి గౌడ్, సిరాజుద్దీన్, దన్ను సింగ్, ములకల కవిత, భారీ, ములుగు ప్రకాష్, సిరిపురం నాగప్రసాద్, చాంద్, గడ్డం విలాస్ రెడ్డి, పెద్దగారి తిరుపతి, వెన్నం రజిత రెడ్డి, స్వప్నశ్రీ ,ఊరడి లత, కంరుద్దిన్, కుర్ర పోచయ్య, హస్తపురం రమేష్, నూనె గోపాల్ రెడ్డి, హస్తపురం తిరుమల, యనమల మంజుల, మాలోతు మహాలక్ష్మి, షబానా మహమ్మద్ ,అనీఫ్, వంగల విద్యాసాగర్ ,నాగుల సతీష్, ఇమామ్ ,బషీర్, పరదాల లింగమూర్తి, మామిడి సత్యనారాయణ రెడ్డి, నెల్లి నరేష్ , అమీర్ ,జీడి రమేష్ ,కుంభాల రాజకుమార్, పోరండ్ల రమేష్, ఖలీల్ ,జీలకర్ర రమేష్, అజీమ్, పర్వత మల్లేశం, గంగుల దిలీప్ ,ముక్క భాస్కర్ ,బత్తిని చంద్రయ్య గౌడ్, ఎలగందుల మల్లేశం, దిండిగాల మధు, మాదాసు శ్రీనివాస, చింతల కిషన్, భశెట్టి కిషన్, వీర దేవేందర్, మిరాజ్, హిజ్రా, పొలాస వాసు, జ్యోతి ,ఎస్డి అజ్మత్, దామోదర్, బాబుల్ వర్మ, బోనాల మురళి, బొమ్మ ఈశ్వర్ గౌడ్, గడ్డం శ్రీరామ్, శ్రీరాముల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మూడు తరాలుగా వీళ్లేనా!

మొదటిపేజీ తరువాయి..

జ్యోతి నగర్ (ప్రజా జ్యోతి), మార్చి 29: స్థానికేతర గడ్డం వెంకటస్వామి (కాక), వివేక్ వెంకటస్వామి, వినోద్ లు పెద్దపల్లి పార్లమెంట్ లో రాజకీయ దోపిడీ చేసి గత 40 సంవత్సరాలుగా అధికారంలో ఉండి పెద్దపల్లి పార్లమెంటుకు ఇసుమంత అభివృద్ధి చేసిన దాఖలాలు ఏమీ లేవని నేతకాని మహర్ హక్కుల పరిరక్షణ సంఘం జాతీయ స్టీరింగ్ కమిటీ చైర్మన్ బండారి కనకయ్య శనివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంటు నుండి కాకా కుటుంబం ఎంపీలుగా ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా అధికారం పొంది, ఆ తర్వాత హైదరాబాదులో మకాంవేసి కనీస ప్రజల మౌలిక సదుపాయాలు తీర్చలేకపోయారని అన్నారు. 40 సంవత్సరాలుగా కాకా కుటుంబం పెద్దపల్లి పార్లమెంట్లో రాజకీయ, సామాజిక, ఆర్థిక దోపిడీ చేస్తూ పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని స్థానిక మాదిగ, నేతకాని మహర్, మాల సామాజిక వర్గాలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని తెలిపారు. మళ్లీ ఇప్పుడు కాక వెంకట స్వామి మనవడు గడ్డం వంశీకృష్ణ పెద్దపల్లి పార్లమెంటు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీలో ఉన్నాడని, ఒకవేళ గడ్డం వంశీ కృష్ణకు పెద్దపల్లి ఎంపీగా అవకాశమిస్తే భవిష్యత్తులో మాదిగ సామాజిక వర్గానికి, నేతగాని మహర్ సామాజిక వర్గానికి పెద్దపల్లి పార్లమెంట్లో మనుగడే ప్రశ్నార్థకమవుతుందని అన్నారు. ప్రస్తుతం మాదిగ, నేతకాని మహర్ సామాజిక వర్గాలకు జీవన మరణ సమస్య ఉన్నది కాబట్టి ఈ సమయంలో మాదిగ, నేతకాని మహర్ ప్రజలు సరైన నిర్ణయం తీసుకోకపోతే భవిష్యత్ తరాలకు అన్యాయం చేసిన వారు అవుతారని తెలిపారు. రాబోయే రోజులు మాదిగలకు నేతకాని మహర్ లకు అత్యంత ముఖ్యమైన రోజులని, మాదిగ, నేతకాని మహర్ ప్రజలు ఆలోచించి వారి యొక్క అభివృద్ధికి నిరోధకులుగా మారుతున్న స్థానికేతర గడ్డం వెంకటస్వామి (కాకా) కుటుంబాన్ని పెద్దపల్లి పార్లమెంట్ నుండి తరిమివేయాలని పిలుపునిచ్చారు.



## కొనుగోళ్లలో ఇబ్బందులు లేకుండా చూడాలి

మొదటిపేజీ తరువాయి..

మిల్లర్లు ఎదుర్కొనే సమస్యలపై ఎఫ్ సి ఐ అధికారుల సమీక్షిస్తానని అదేవిధంగా హమాలీ ట్రాన్స్పోర్ట్ తదితర ఇబ్బందులపై చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. రబీలో బాయిల్డ్ రైస్ మాత్రమే చేయడానికి మిల్లర్లు ముందుకు రావడంతో వారి నుండి రిప్రజెంటేషన్ తీసుకున్న కలెక్టర్ దానిని పై అధికారులకు పంపిస్తానని పేర్కొన్నారు. రానున్న రబీ కొరకు మిల్లర్లు ఇబ్బందులు ఎదుర్కోకుండా ఇప్పటినుండే చర్యలు చేపట్టాలని సూచించారు. క్షేత్రస్థాయిలో మిల్లులను తనిఖీ చేస్తానని ఆమె తెలిపారు. ప్రతిరోజు 3873 మిల్లింగ్ టార్గెట్ జరిగేలా చూడాలని, మిల్లింగ్ లో వెనుకబడిన మిల్లర్లు ప్రగతిని సాధించాలని ఆమె పేర్కొన్నారు. గన్ని సమస్యలు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు, అదేవిధంగా జిల్లాలో 341 కొనుగోలు కేంద్రాలకు ఇన్చార్జీలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. అధికారులు మిల్లర్లు సమన్వయంతో వ్యవహరించి రైతులు ఇబ్బందులు ఎదుర్కోకుండా చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ డిఎస్ఓ గౌరీ శంకర్, పౌరసరఫరాల అధికారి రజినీకాంత్, ఏ ఎస్ ఓ సురేష్, రైస్ మిల్లర్ల అసోసియేషన్ సభ్యులు, ఇతర మిల్లర్లు పాల్గొన్నారు.





## రంజాన్ మాసం సందర్భంగా వెంకట్రావుపేట ఈద్గా దగ్గర వసతులు కల్పించాలి

**మెట్ పల్లి మర్కజి ఇంత జామీ కమిటీ మిల్లత్ -ఏ- ఇస్లామియా ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం**

మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 30 ( ప్రజా జ్యోతి) : ముస్లింల అతి పెద్ద పండుగ రంజాన్ పవిత్ర మాసంసందర్భంగా పట్టణంలోని మస్జిద్ లతోపాటు.వెంకట్రావ్ పేట్ లోని ఈద్గా వద్ద అన్ని వసతులు కల్పించాలని కోరుతూ శనివారం మున్సిపల్ కమిషనర్ టి మోహన్ కు వినతి పత్రం అందజేశారు.పండుగ సందర్భంగా మస్జిద్ ల దగ్గర వీధిలైట్లు ఏర్పాటు చేసి, మంచి నీటి వసతి కల్పించాలని,మస్జిద్,ఖబ్రస్థన్ చుట్టుపక్కల చెత్తాచెదారం లేకుండా శుభ్రపరచాలన్నారు. బ్లీచింగ్ ఫినాయిల్ చల్లించాలని వినతిపత్రంలో కోరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి మర్కజి ఇంత జామీ కమిటీ మిల్లత్ –ఏ–ఇస్లామియా కమిటీ అధ్యక్షుడు ఖుతుబోద్దిన్ పాషా, ఈద్గా అధ్యక్షులు మహమ్మద్ షకీల్, ఈద్గా కమిటీ ఉపాధ్యక్షులు షేక్ సాజిద్, మహమ్మద్ యూసుఫ్, బాబు ఖాన్, ముస్లిం మైనార్టీ నాయకుల తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న స్వామికి మొక్కులు చెల్లించుకున్న కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



మెట్ పల్లి ప్రతినిధి మార్చి 30 ( ప్రజా జ్యోతి) : మెట్‌పల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలోని మల్లన్న స్వామి ఆలయాన్ని శనివారం కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ టిఆర్ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు దంపతులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ తన ఎత్తు బంగారం( బెల్లం) ను స్వామి వారికి సమర్పించుకున్నారు. నియోజకవర్గ ప్రజలను చల్లంగా చూడాలని, సుఖసంతోషాలతో వెలసిల్లేలా చేయాలని మల్లన్న స్వామిని మొక్కుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈకార్యక్రమంలో పెద్దాపూర్ మాజీ సర్పంచ్ తో పాటు పలువురు టిఆర్ఎస్ నాయకులు, గ్రామ ప్రజలు, టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

## కొడిమ్యాలలో ఘనంగా రన్ ఫర్ జీసస్

**నిత్యజనగణమన లో పాల్గొన్న క్రైస్తవ సోదరులు**




కొడిమ్యాల,మార్చి30,(ప్రజాజ్యోతి):గుడ్ ఫ్రైడే,ఈస్టర్ పర్వదినాలను పురస్కరించుకొని కొడిమ్యాల మండల క్రిస్టియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.శనివారం ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ర్యాలీ మధ్యాహ్నం 12 గంటలకు ముగిసింది.అనంతరం పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు జీవన్ కుమార్ మాట్లాడుతూ మానవాళి పాప విమోచనానికి యేసుక్రీస్తు తన ప్రాణాలను సిలువలో అర్పించిన రోజును గుడ్ ఫ్రైడేగా,తిరిగి మూడో రోజు ఆదివారం సమాదిలో నుండి లేచిన రోజు ఈస్టర్‌గా జరుపుకుంటామని తెలిపారు.ఈ సందర్భంగా అంగడి బజార్ ఆవరణలో ప్రతిరోజు ఉదయం 9 గంటలకు జరిగే నిత్య జనగణమన లో క్రైస్తవ సభ్యులు పాల్గొని దేశ భక్తిని చాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో క్రీస్తుసైన్యం సభ్యులు, మండల క్రిస్టియన్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పీ పార్టీ ఎంపీ అభ్యర్థి బరిలో ఇరికిల్ల రాజనర్సయ్య?

**పాత పరిచయాలే పెట్టుబడిగా రంగంలోకి దళిత నేత!**

మంథని, మార్చి 30 (ప్రజా జ్యోతి) పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో కొన్ని రోజుల నుండి జాతీయ పార్టీలైన బిజెపి, కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలకు సంబంధించిన అభ్యర్థులలో ఇద్దరు మాల వర్గానికి సంబంధించిన నేతలు ఉంటే మరొకరు నేతకాని వర్గానికి సంబంధించిన నేత ఉన్నారు. అయితే మరోపక్క టిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలు మాదిగ సామాజిక వర్గాన్ని మోసం చేశాయని గల్లి నుండి ఢిల్లీ దాకా నిరసన కార్యక్రమాలకు పిలుపునివ్వడం జరిగింది. ఇందులో భాగంగానే గురువారం నాడు మాదిగ జేపీసీ రాష్ట్ర అధ్యక్షుడు పిడమర్తి రవి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు ఢిల్లీలో మాదిగ నేతలతో ఆందోళన సైతం నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాల సామాజిక వర్గానికి చెందిన గడ్డం వంశీకృష్ణకు టికెట్ ఇవ్వగా మరో పక్క బిఆర్ఎస్ పార్టీ నుండి మాల సామాజిక వర్గం నుండి కొప్పుల ఈశ్వర్ కు టికెట్ ఇవ్వడం జరిగింది. బిజెపి పార్టీ నుండి మాల సామాజిక ఉపకులమైన నేతకాని కులం నుండి గోమాస శ్రీనివాస్ కు అధిష్టానం టికెట్టు ఇవ్వడం జరిగింది. ఈ మూడు రాజకీయ పార్టీలు మాదిగలను మోసం చేశాయని ఇప్పటికే తీవ్రమైన అసంతృప్తితో మాదిగ సామాజిక వర్గం ఉంది. పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో నాలుగు లక్షల పైచిలుకు ఉన్న మాదిగ సామాజిక వర్గం ఓట్లు ఈసారి జరిగే ఎన్నికల్లో మాదిగలు ఎవరికి ఓట్లు వేస్తారో అని ఉత్కంఠ నెలకొంది.

**బరిలో బహుజన సమాజ్ పార్టీ నేత**

ఈ క్రమంలో బహుజన సమాజ్ పార్టీ బిఎస్పినుండి రిటైర్డ్ ట్రాన్స్ కో ఏఈ ఇరికిల్ల రాజనర్సయ్య బిఎస్పి పార్టీ నుండి పెద్దపల్లి ఎంపీగా పోటీ చేయుటకు ఆసక్తి చూపుతున్నారు. రాజ నరసయ్య ప్రస్తుతం బీఎస్పీ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గా వ్యవహరిస్తూ పార్టీని సంస్థగతంగా నిర్మాణం చేస్తున్నారు. మూడు ప్రధాన రాజకీయ పార్టీలు మాదిగలను రాజకీయంగా వాడుకొని మోసం చేశాయని అందరూ అనుకుంటుంటే పెద్దపల్లి ఎంపీ టికెట్ ఆశావాహునిగా ఉన్న బిఎస్పీ పార్టీ నుండి మాదిగ సామాజిక వర్గానికి చెందిన రిటైర్డ్ ట్రాన్స్ కో ఏఈ రాజనర్సయ్య పెద్దపల్లి ఎంపీ బరిలో ఉంటే పెద్దపల్లి పార్లమెంట్ సెగ్మెంట్ లో రాజకీయం రసవత్తరంగా మారే అవకాశం ఉంటుంది. బీఎస్పీ పార్టీ నుండి మాదిగ సామాజిక వర్గానికి చెందిన రాజనర్సయ్య బరిలో ఉంటే మాదిగల ఓట్లు ఆయనకు అనుకూలంగా వేస్తే మాత్రం ఆయన కూడా గెలుపు బాటలో ఉంటారని రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో అత్యధిక ఓట్లు కలిగిన మాదిగ సామాజిక వర్గం నుండి అదే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి రాజ నరసయ్య కు ఎంపి టికెట్ ఇస్తే ఆయన గెలుపు కూడా సునయాసంగా ఉంటుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇరికిల్ల రాజనర్సయ్య వృత్తిరీత్యా రామగుండం, మంచిర్యాలలో మంథని, బెల్లంపల్లి, పెద్దపల్లిలో తెలంగాణ రాష్ట్ర నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషనల్ కంపెనీ లిమిటెడ్ ట్రాన్స్ కోలో ఏఈ, ఇన్చార్జి ఏడీఈ గా వివిధ హోదాలలో అధికారిగా విధులు నిర్వహించి రైతులు, ప్రజల మన్ననలు పొందారు. మంథనిలో గత సంవత్సరం రిటైర్మెంట్ అయినారు. రాజనర్సయ్యకు పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాలలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన నేతలతో దళిత సంఘాల నాయకులతో



మంచి సంబంధాలు ఉన్నాయి. అధికారిగా విధులు నిర్వహిస్తూ మరోపక్క దళిత ఉద్యమాలకు కూడా ఆయన ఎన్నోసార్లు విరాళాలు ఇచ్చి ఉద్యమాలను ప్రోత్సహించారు. గత సంవత్సరం గోదావరిఖనిలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ గా కూడా వ్యవహరించి మహనీయుల జయంతి ఉత్సవాల నిర్వహణలో అన్ని రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులతో దళిత సంఘాల నేతలతో కలిసి ఘనంగా నిర్వహించారు. రామగుండం నియోజకవర్గానికి చెందిన ఇరికిల్ల రాజనర్సయ్య దివంగత రామగుండం మాజీ ఎమ్మెల్యే మాజీ మంత్రి మాతంగి నరసయ్య అల్లుడు కావడం మరో విశేషం. ఏది ఏమైనా ఈసారి మూడు ప్రధాన రాజకీయ పార్టీలు మాదిగలను మోసం చేశాయని మాదిగలకు న్యాయం చేసే ఏకైక పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ బిఎ స్పి అని ఒకవేళ బిఎస్పి పార్టీ నుండి పెద్దపల్లి పార్లమెంటు ఎంపీగా అవకాశం అధిష్టానం కల్పిస్తే మాదిగ సామాజిక వర్గానికి అండగా ఉంటూ పెద్దపల్లి పార్లమెంట్ సెగ్మెంట్లో బీఎస్పీ పార్టీ జెండా ఎగరవేస్తానని బహుజనుల రాజ్యాధికారం కేవలం బిఎస్పి పార్టీ తోనే సాధ్యమని ఇరికిల్ల నరసయ్య తెలిపారు. ఒకవేళ బీఎస్పీ పార్టీ అధిష్టానం రామగుండం నియోజకవర్గానికి చెందిన ఇరికిల్ల రాజనర్సయ్య కు టికెట్ ఇస్తే రాజకీయం రసవత్తరంగా మారే అవకాశం ఉంటుందని మాదిగలు ఏకమై బిఎస్పి పార్టీని ఆదరిస్తే గెలుపు బీఎస్పీ ఖాతాలో పడినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని ప్రజలు, రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు.

## ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ ఆధ్వర్యంలో హెల్త్ అండ్ సేఫ్టీ పై కార్మికులకు అవగాహన



మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 30 ( ప్రజా జ్యోతి) : లేబర్ క్యాయపు లో ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్,అధ్వర్యంలో ( హెల్త్ అండ్ సేఫ్టీ) పై శనివారం కార్మికులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ,ఈ కార్యక్రమంలో ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ యూఏఈ దుబాయ్ అధ్యక్షులు బత్తిని రాజాగౌడ్ పాల్గొని మాట్లాడారు ,వివిద రంగాల్లో కార్మికులుగా గల్ఫ్ లో, పని చేస్తున్నారు, అయితే పని చేస్తున్న సమయం లో హెల్త్ పై శ్రద్ధ అవసరం కావున మనం సేఫ్టీ గా పని చేస్తు ఉండాలన్నారు. ముఖ్యంగా గ్లోవ్స్, మాస్క్,హ్యాండ్ సంటైజర్. సేఫ్టీ బెల్టు, సేఫ్టీ సూ, సేఫ్టీ గోగులు, సేఫ్టీ జాకెటు, సేఫ్టీ డ్రైవింగ్ గురించి కూడా ఆలోచించాలన్నారు., వీటిని అనుసరిస్తూ ప్రతిదినమూ మనపని మనంచేసుకోవాలన్నారు.,ఆదేవిధాంగ ఆరోగ్యం పై శ్రద్ధ అవసరం అని ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ యూఏఈ దుబాయ్ అధ్యక్షులు బత్తిని రాజా గౌడ్అన్నారు. గల్ఫ్ కార్మికులు, ఉద్యోగులు , గాల్ఫ్ లో చదువుతున్న, విద్యార్థులు,కార్మికుల పేర్లను రేషన్ కార్డు నుండి తొలగించ వద్దన్నారు. కార్మికుల పిల్లలకు గురుకుల పాఠశాలలో అవకాశం కలిపించాలని, ప్రతి మండల కార్యలయంలో గల్ఫ్ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక అధికారిని నియమించాలన్నారు.ఈ సందర్భంగా రాజాగౌడ్ కు వినతి పత్రం ను కార్మికులు అందజేశారు. ఈ మధ్య అనారోగ్యం కు గురు ఆయిన కార్మికులు పలు,సమస్యలను ,ప్రవాస మిత్ర లేబర్ యూనియన్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తానని ఈ సందర్భంగా రాజాగౌడ్ తెలిపారు ఈ కార్యక్రమంలో బి. రవి, ఎస్. పవన్, ఏ. రమేష్, వి. నవీన్, బి. నర్సయ్య, పి .మల్లేష్, ఎస్. ప్రవీణ్, బి. వినీత్, కే. ప్రసాద్, ఎస్, శ్రీనివాసులతోపాటు తదితరులు పాల్గొన్నారు.



## పదవి విరమణ వీడ్కోలు

గోదావరిఖని, మార్చి 29 (ప్రజా జ్యోతి) సింగరేణిలో వివిధ విభాగాలలో పనిచేస్తూ పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు సంస్థ ఆర్జీవన్ జీఎం ఘనంగా వీడ్కోలు గోదావరిఖని జిఎం కార్యాలయం లో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై సివిల్ క్వాలిటి డిపార్ట్మెంట్ లో పని చేస్తూ పదవి విరమణ పొందుతున్న జే.ఆర్ ఇంజనీరు కు పోట్లురి శ్రీనివాస్ రావు కు పూలమాల వేసి శాలువాలతో సత్కరించారు.జ్ఞాపికను బహుకరించారు. శేష జీవితాన్ని సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు.ఈ సందర్భముగా జియం మాట్లాడుతూ క్రమశిక్షణతో స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్నలను పొందారని, పదవి విరమణ అనేది అనివార్యమన్నారు. ప్రతి ఒక్కరూ పదవి విరమణ పొందుతారని, వారి శేష జీవితం సుఖ శాంతులతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జిఎం రాం మోహన్, ఏజీఎం పర్సనల్ లక్షి నారాయణ, ఏజీఎం సివిల్ నాగేశ్వర్ రావు, ఎఐటియుసి ప్రతినిది పద్మ, సిఎంఒఏఐ జనరల్ సెక్రటరి కోలా మల్లేష్,సీనియర్ పిఒ హనుమంత రావు పాల్గొన్నారు.

## కూరగాయల వ్యర్థాలను ఇష్టానుసారంగా పడవేస్తే చర్యలు

**కూరగాయల మార్కెట్ ను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు**



సుల్తానాబాద్ మార్చ్ 30( ప్రజా జ్యోతి) స్థానిక కూరగాయల మార్కెట్ ను మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు కౌన్సిలర్లతో కలిసి శనివారం పరిశీలించి కూరగాయల వ్యర్థాలను ఇష్టానుసారంగా పారవేరేయకుండా చెత్త డబ్బాలు ఏర్పాటు చేసుకోవాలని తద్వారా మార్కెట్ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంటాయని అదేవిధంగా ఇకపై రోజు చెల్లించే థాయ్ బజార్ రుసుము పది రూపాయలు మాత్రమే చెల్లించాలని వర్తక వ్యాపారులకు తెలియజేశారు. అనంతరం ఎనిమిదో వార్డ్ మార్కండేయ కాలనీలో ప్రత్యేక పారిశుధ్య పనులను వార్డ్ కౌన్సిలర్ చింతల సునీత రాజు కలిసి పరిశీలించి డ్రైనేజీ లో సిల్ట్ ను పూర్తిగా తొలగించి ఎప్పటికప్పుడు పారిశుధ్యం మెరుగు పరిచేందుకు కృషి చేయాలని పారిశుధ్య సిబ్బందిని ఆదేశించారు.చెత్తను ఇంటి పరిసర ప్రాంతాలలో పారవేయకుండా వార్డ్ లోకి వచ్చే స్వచ్ఛ ఆటో లకి ఇవ్వాలని కాలనీ వాసులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తో పాటు కౌన్సిలర్స్ కూకట్ల గోపి రాజన్న చింతల సునీత రాజు కాలనీ వాసులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## రోడ్డుపై రైతుల ధర్నా, రాస్తారోకో

కథలాపూర్, మార్చి 30(ప్రజాజ్యోతి): కథలాపూర్ రైతుల పంట పొలాలకు నీళ్లు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మండలంలోని దుంపేట ఎస్సారెస్పీ వరద కెనాల్ పై బైఠాయించి ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ చేతికొచ్చిన పంట ఎండిపోతుందని, ఎస్సారెస్పీ వరద కెనాల్ లో నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. మొన్న విడుదల చేస్తున్నామని చెప్పి నీళ్లు ఇవ్వకపోవడం దారుణమని,నీళ్లు ఇవ్వకపోతే పంటలు పూర్తిగా ఎండిపోయి నష్టం సంభవించనున్నట్లు, పంటలు ఎండిపోకుండా వెంటనే నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



## సమాజ శ్రేయస్సు కోసమే కవులు కృషి చేయాలి

**రామయ్య గుప్త వర్ధంతిలో వక్తలు**

మంథని, మార్చి 30 (ప్రజా జ్యోతి): సాహిత్య సాంస్కృతిక విద్యా రంగాలలో చేసీన సేవాభావం స్ఫూర్తి బాటలో రావికంటి రామయ్య గుప్తాను వక్తలు ప్రశంసించారు.స్వర్గీయ రావికంటి రామయ్య విరచిత సాహిత్య ప్రక్రియను ఆయన పదహేనవ వర్దంతి కార్యక్రమంలో పలువురు కొనియాడారు.మంథని విద్యార్థి యువత స్వచ్ఛంద సంస్థ నిర్వహించిన వర్ధంతి క్రమానికి ఆ సంస్థ అధ్యక్షుడు కొండేల మారుతి ఆధ్వర్యంలో జరిగింది.జ్యోతి ప్రజ్వల్లన రావి కంటి రామయ్య గుప్త చిత్ర పటానికి మా లాలంకరణ అనంతరం ఆయన స్మృతి పథంలో మౌనం వహించారు. సామాజిక సాంస్కృతిక విద్యా ఆద్యాత్మిక ధార్మిక రంగాలలో ప్రభావితం చేసిన అనుభూతులను సోదహరంగా వివరించారు. రావికంటి రామయ్య గుప్తా స్వీయ సమగ్రత పాఠ్యపుస్తకాలలో ప్రచురించిన విషయాన్ని అనేకులు ప్రస్తావించారు. గురువును సుస్మరిస్తు తాటి బుచ్చన్న గౌడ్, శశిభూషన్ కాచే ,భోగోజు శ్రీనివాసు, సర్వేబాపు, రేపాల రమేష్, మాడిశెట్టి సుదర్శన్ , నారమల్ల లక్ష్మన్ ఇత్యాదులు పాల్గొని రారాగు నుస్మరించారు.

## దళితులు చట్టాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలి : తహసిల్దార్ జాహీద్ పాషా



కాల్వశ్రీరాంపూర్,(ప్రజాజ్యోతి), మార్చి 30: దళితులు చట్టాల పట్ల అవగాహన పెంపొందించుకొని ముందుకు సాగాలని తహసిల్దార్ జహీద్ పాషాసూచించారు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని వెన్నంపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో శనివారం రోజున అంటరానితనం నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించారు దళిత వాడల్లో పర్యటించారు వారి బాగోగులు వారి వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు ఎవరైనా దళితుల పట్ల వివక్ష చూసినట్లయితే చట్టరీత్యా తీవ్ర నేరంగా పరిగణించవలసి వస్తుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి ఎంపీడీవో కలికోట రామ్మోహన చారి ఏవో నాగార్జున ఏ ఈ ఓ రాజుఆర్ ఐఉదయశ్రీ సెక్రెటరీ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఘన సన్మానం



మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 30 ( ప్రజా జ్యోతి) : తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ రోడ్డు రవాణా శాఖ,బీసీ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ను శనివారం జగిత్యాల జిల్లా సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మికుల జిల్లా అధ్యక్షులు చెట్ల చంద్ర శేఖర్ గౌడ్,ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు నేరెళ్ల సుభాష్ గౌడ్ లు హైదరాబాదులోని మంత్రి నివాసంలో శనివారంమ ర్యాద పూర్వకంగా కలిసి మంత్రిని సన్మానించారు. అనంతరం గీత కార్మికుల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈకార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి

**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..**



కథలాపూర్, మార్చి 30(ప్రజాజ్యోతి): కథలాపూర్ మండలం పోసానిపేట గ్రామంలో శనివారం ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పర్యటించారు.. ఎమ్మెల్యేగా గెలిచి మొదటిసారి గ్రామానికి వచ్చిన సందర్భంగా ప్రభుత్వ విప్ ను గ్రామస్తులు వివిధ కుల సంఘాల సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో మీ ముందుకు నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని వచ్చానని మీరు నాపై నమ్మకం ఉంచి నన్ను వేములవాడ ఎమ్మెల్యేగా గెలిపించినందుకు మీకు ఎల్లవేళలా రుణపడి ఉంటాను అన్నారు.గత పది సంవత్సరాల నియంతృత్వ పరిపాలనకు చరమ గీతం పాడుతూ ప్రజా ప్రభుత్వ ఏర్పాటులో తోడ్పాటున అందించిన వేములవాడ నియోజకవర్గ ప్రజలతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గెలిచిన మొదటి రోజే నా ఎమ్మెల్యే పదవిని వేములవాడ నియోజకవర్గం ప్రజలకు అంకితం చేశానని అన్నారు.. నియోజకవర్గ అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యం చేసేందుకే నా ఎమ్మెల్యే పదవి మీకు అంకితం చేశాం అన్నారు. నా గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరిని కళ్లారా చూసానని మీరు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానన్నారు.కథలాపూర్ మేడిపల్లి భీమారం మండలాల ప్రజల చిరకాల వాంఛ, సాగునీటికి త్రాగునీటికి ఎంతో ఉపయోగపడే వరప్రదాయని కలికోట సూరమ్మ చెరువు రిజర్వాయర్ గా మార్చాలని గతంలో కాంగ్రెస్ పార్టీ తరపున అనేక ఆందోళనలు చేశామని అయిన గత ప్రభుత్వంలో ఎలాంటి చలనం రాలేదన్నారు.కేవలం 2018 ఎన్నికల్లో నన్ను ఓడగొట్టేందుకే బీఆర్ఎస్ పార్టీ వారు 196 కోట్లతో శిలాఫలకం వేయించారని కానీ ఆనాటి నుండి కుడి ఎడమ కాలువల్లో తట్టెడు మట్టి కూడా తీయలేదని అన్నారు. అప్పట్లో ప్రతినెల 22న కలికోట సూరమ్మ చెరువు నిర్మాణానికి అనేక ఆందోళనలు చేశామని ఉగాది పండుగ రోజు కూడా శిలాఫలకానికి కుడుకల పేర్లు వేశామని ఇలా అనేక ఆందోళన రాస్తారోకోలు పాదయాత్రలు సాక్షాత్తు అప్పటి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్టు వరకు వచ్చి చూశారని గుర్తు చేశారు.మనం చేసిన ఆందోళనతో ఆనాడు ప్రగతి భవన్ గేట్లు తెరుచుకొని ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల పేరిట ఇక్కడి బీఆర్ఎస్ నాయకులకు ఫోన్ చేసి సూరమ్మ చెరువు ప్రాజెక్టు ఎంత పని అయిపోతుంది మాయమాటలు చెప్పి మళ్ళీ ఇక్కడి ప్రజానీకాన్ని మోసం చేశారన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలోనే మొదటి ప్రాధాన్యత క్రమంలో మన నియోజకవర్గంలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును పెట్టారని త్వరలోనే కలికొట సూరమ్మ చెరువు ప్రాజెక్టు పూర్తి చేస్తామని అన్నారు.. అందులో భాగంగానే కుడి కాలువ ఎడమ కాలువ నిర్మాణానికి సర్వేలు జరుగుతున్నాయిని, త్వరలోనే పనులకు కూడా ప్రారంభం అవుతాయన్నారు.వరద కాలవ లో నీరు నిలిచేలా కథలపూర్ మేడిపల్లి మండలాల్లో పరిధిలో రెగ్యులేటర్ల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు.ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయంగా నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగరాజు, అజీమ్, తోట్ల అంజయ్య, కల్లెడ గంగాధర్, హరిప్రసాద్, శ్రీహరి, చారీ, సంతోష్ తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ను శుభాకాంక్షలు తెలిపిన ఆల్ బీసీ మైనారిటీ వెల్ఫేర్ నాయకులు



- **నూర్ భాష కార్పొరేషన్ ఏర్పాటు కి మద్దతు**
- **ముఖ్యమంత్రి ని కలిసేందుకు అనుమతి**
- **ఆల్ బీసీ మైనారిటీ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అంకూస్**

జమ్మికుంట, మార్చి30(ప్రజా జ్యోతి ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన కార్పొరేషన్ లలో తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నూతనంగా నియామకమైన డాక్టర్ మహమ్మద్ రియాజ్ పీసీసీ అధికార ప్రతినిధి, మ్యానిఫెస్టో కమిటీ మెంబెర్ ను శనివారం జమ్మికుంట మండలానికి చెందిన ఆల్ బీసీ మైనారిటీ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అంకూస్ హైదరాబాద్ లో వారి నివాసం లో మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు... ఈ సందర్బంగా మహమ్మద్ అంకూస్ గ్రాంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ మహమ్మద్ రియాజ్ ని పుష్పగుచ్చం ఇచ్చి శాలువతో సత్కరించారు...ఆల్ బీసీ మైనారిటీ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అంకూస్ గ్రంథాలయం చైర్మన్ తో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు అయినప్పటికీ, ప్రభుత్వం మారినప్పటికి రాష్ట్రంలో దూదేకుల కులస్థులని కేవలం ఓట్లకోసం మాత్రమే గుర్తిస్తున్నారు తప్ప దూదేకుల కులస్థుల అభివృద్ధి కి ఎలాంటి బడ్జెట్ కేటాయించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు..ఇప్పటికైనా డాక్టర్ మహమ్మద్ రియాజ్ పీసీసీ అధికార ప్రతినిధి, మ్యానిఫెస్టో కమిటీ మెంబెర్ గా తమ వంతుగా దుదేకుల నూర్ భాష కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించాలని కోరారు.. దీని కోసమై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ప్రత్యేక్షంగా కలిసి దూదేకుల కులసంఘ సమస్యలు విన్నవించడానికి అనుమతి తీసుకోవాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి సంఘ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు మహమ్మద్ అంకూస్ తెలిపారు... ఈ కార్యక్రమంలో ఆల్ బీసీ మైనారిటీ నాయకులు మహమ్మద్ అమన్, రియాజ్, అన్వర్ పాల్గొన్నారు.

## ఆర్థిక అభివృద్ధి ద్వారానే మహిళా సాధికారత సాధ్యం




**కుట్టు మిషన్ శిక్షణ ముగింపు కార్యక్రమం**
**బాలవికాస ప్రోగ్రాం ఆఫీసర్ లత...**

జమ్మికుంట,మార్చి 30( ప్రజా జ్యోతి): బాల వికాస స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ద్వారా ఆర్థిక అభివృద్ధి చెందాలని అప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని బాలవికాస ప్రోగ్రాం ఆఫీసర్ లత పేర్కొన్నారు.జమ్మికుంట పట్టణంలో 15 మంది మహిళలకు 21 రోజులుగా కుట్టు శిక్షణలో మెలుకువలు నేర్పించారు.శనివారం జమ్మికుంటలో జరిగిన ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొనీ దీని ద్వారా ప్రతి కుటుంబం లబ్ధి పొంది ఎంతో మందికి ఆదర్శంగా నిలువాలని కోరారు.ఉత్సాహవంతమైన మహిళలు ముందుకు వచ్చినట్లయితే వారికి ఆయా రంగాలలో శిక్షణ ఇచ్చి వెన్నుదన్నుగా నిలుస్తామని ఆమె అన్నారు..జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన మాట్లాడుతూ ఆర్థిక అభివృద్ధి ద్వారా కుటుంబ సమస్యలు పరిష్కారం అవుతాయని పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాలలో రాణించాలని అన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో జమ్మికుంట బాల వికాస కో ఆర్డనేటర్లు సుమలత,శిరీష, శిక్షకురాలు లావణ్య తదితరులు పాల్గొన్నారు.



## గల్లీలో ఎవరు ఉన్నా ఢిల్లీలో మాత్రం మోదీనే ఉండాలి

**మంథనిలో ప్రచార కార్యక్రమం**
**నిర్వహించిన గోమాస శ్రీనివాస్**

**పెద్దపల్లి పార్లమెంట్ లో విజయం మాదే**
**పెద్దపల్లి జిల్లా బీజేపీ అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి**

మంథని, మార్చి 30 (ప్రజా జ్యోతి): బీజేపీ గెలుపుతో కుటుంబ, రాజరిక పాలనకు చరమ గీతం పడుదామని పెద్దపల్లి బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ కార్యకర్తల సమావేశంలో అన్నారు. పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో శుక్రవారం రాత్రి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, ఎన్నికల ప్రచారంలో పాల్గొని కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం బీజేపీ పార్టీ ఆఫీస్ రాంరెడ్డి కాంప్లెక్స్ పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిధిలుగా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మన దేశం మరింతగా అభివృద్ధి చెందాలంటే, బడుగు బలహీన వర్గాలకి న్యాయం జరగాలంటే బీజేపీ పార్టీ ని గెలిపించాలని, కార్యకర్తలు పట్టుదాలతో కృషి చేస్తే పెద్దపల్లి లో బీజేపీ పార్టీ విజయం ఎవరు ఆపలేరని, కాంగ్రెస్ జూట హామీలు, అవినీతి బిఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, ఈసారి 400 సీట్ల తో బీజేపీ పార్టీ సంచలన విజయం సాధిస్తుందని అన్నారు. ఎలాంటి అవినీతి, అక్రమాలు లేని బీజేపీ పార్టీని మళ్ళీ ఇంకోసారి అధికారం ఇవ్వాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారు. గల్లీలో ఎవరు ఉన్న ఢిల్లీలో మాత్రం మోదీనే ఉండాలన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త అహర్నిశలు కృషి చేయాలనీ పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పార్లమెంట్ కన్వినర్ నగునూరి వెంకటేష్ గౌడ్,రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ కొండపాక సత్య ప్రకాష్,అసెంబ్లీ కన్వినర్ మల్కామోహన్ రావు ,కో కన్వినర్ నాంపల్లి రమేష్ , అన్ని మండలల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యకు బై...బై... వీడాలంటే మనసంటుంది నై... నై..

చిన్నబోయినవి చిలిపి మొహాలు
మూగబోయినవి గోల పెట్టే గొంతులు
పాఠశాల ను పర్మినెంట్ గా వీడుతున్నందుకు కాబోలు
తరగతి గదిని వదిలేస్తున్నది తాత్కాలికంగా కాదని గుబులు
దుఃఖాన్ని దిగమింగుతూ దిక్కులు చూస్తూ
ఆఫీసు రూములో మీరలా మాముందు నిలబడ్డారు
వీడ్కోలు చెప్పాలన్నట్లు
మీతో మాట్లాడుతున్నా గమనించలేదు మేము
పొడిగా ఉన్న మా కళ్లు తడిగా మారుతున్నట్లు



ఎందుకంటే...
నర్సరీ నుండి ఎదిగారు కొందరు మాముందు
మధ్యలో మమేకమయ్యారు మరికొందరు మాయందు
మీరందరూ ప్రకటిస్తున్నారు పాఠశాల విద్యకిక బందు
మీ అల్లర్లు ఆకతాయి పనులు చూడలేము ఇక ముందు
ఐదేళ్ల వయస్సులో
అప్పుడు స్కూల్ కి రావాలంటే ఏడుపు
పదిహేనేళ్ళ వయస్సులో
ఇప్పుడు స్కూల్ ని వీడాలంటే నిట్టూర్పు
చూస్తుంటే గడిచాయి క్షణంలా ఈ పదేళ్లు
మీరు మమ్మల్ని వదిలినా ఉంటాయి పదిలంగా మీ ఆనవాళ్లు
స్టడీ హవర్ లో చదివినట్లు నటించిన కళ్ళు
స్పోర్ట్స్ పీరియడ్ అంటే పది నిమిషాల ముందే పరుగెత్తిన కాళ్ళు
క్లాస్ లో టీచర్ లేనప్పుడు చేసిన అల్లర్లు
అంతఃపాఠశాల పోటీల్లో మీ ప్రతిభ తో ఎదుటివారికి కుచ్చిన ముల్లు
కల్చరల్ లో మిమ్మల్ని చూస్తే అందరి కళ్ళు చెమ్మగిల్లు
పాఠశాల ప్రత్యేక పండుగలకు జనాలతో మీరు పొందిన ప్రశంసల జల్లు
ఇవన్నీ గుర్తుకొస్తూనేఉంటాయి పలుమార్లు

చివరిగా..
కావాలి మాకు మీరిచ్చే బహుమతి
పది కి పది
ఉపాధ్యాయులందరు కోరుకుంటున్నారు మీ ప్రగతి
పై చదువుల్లో ఉండాలి ప్రతి సంవత్సరం పురోగతి
మీవల్ల పెరగాలి మీ తల్లిదండ్రుల పరపతి
ఎదగాలి మీరందరూ జనాలు పట్టేలా హారతి

రచన
హరినాథ్ రాజు చెన్నమాధవుని,
ప్రిన్సిపాల్,
కృష్ణవేణి టాలెంట్ స్కూల్,
రుద్రంగి.

## స్వర్ణ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి బండి సంజయ్ కి ఆహ్వానం

### స్వామి వారిని దర్శించుకున్న బండి సంజయ్



జమ్మికుంట, మార్చి30(ప్రజా జ్యోతి): భువనగిరిలో 22 ఎకరాల విస్తీర్ణం లో నిర్మించిన ఏడుకొండలు స్వామి స్వర్ణ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించేందుకు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ కి జమ్మికుంట కి చెందిన డాక్టర్ ముక్క రాజేశ్వరయ్య ఆహ్వానించారు..భువనగిరి లో మానేపల్లి వారి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజలకు మరో ఏడుకొండలు స్వామి స్వర్ణ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని చాలా అద్భుతంగా నిర్మించి, శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి ఆధ్వర్యంలో ప్రారంభించగా ఆలయ భూమి దాత,ధర్మకర్త మన్నంపల్లి రామారావు తరపున వారి వియ్యంకుడు జమ్మికుంట పట్టణానికి కి చెందిన ప్రముఖ డాక్టర్ ముక్క రాజేశ్వరయ్య శనివారం కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ని దర్శనానికి రావాలని ప్రత్యేక ఆహ్వానించగా బండి సంజయ్ కుమార్ హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు.. అనంతరం వారికి ఆలయ అర్చకుల చే ఆశీర్వచనం చేపించి, బహుమతి ప్రదానం చేశారు.. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, జమ్మికుంట బీజేపీ మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు పాల్గొన్నారు..

# ఊహాగానాలకు కేంద్ర బిందువుగా కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి ఎంపి స్థానం

### పెద్దపల్లి కోసం ఆరెపల్లి మోహన్ ప్రయత్నం? అయిపోయిన పెళ్లికి బ్యాండ్ మేళాలు



మంథని, మార్చి 30 (ప్రజా జ్యోతి): మానకొండూర్ మాజీ శాసనసభ్యుడు ఆరెపల్లి మోహన్ బిజెపికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆయన టిఆర్ఎస్ నుంచి బిజెపిలో చేరి ఆ పార్టీ అభ్యర్థిగా మానకొండూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. కాంగ్రెస్ పార్టీలోనే రాజకీయ ఓనమాలు దిద్దుకున్న ఆయన సర్పంచుగా జడ్పిటిసి జడ్పీ చైర్మన్ గా శాసనసభ్యుడు ప్రభుత్వ విప్ గా ఆ పార్టీలో ఎదుగుతూ వచ్చారు. 2019 లోక్సభ ఎన్నికల సమయంలో మోహన్ బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు వీఆర్ఎస్ టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేసిన నిరాశే ఎదురయింది. కాంగ్రెస్లో డిసిసి అధ్యక్షుడిగా తన ప్రత్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ ఉండడం ఆయనే కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తారని భావించడంతో బిజెపిలో చేరారు. పార్టీ మారిన ఫలితం అనుకూలంగా రాకపోవడంతో నిరాశకు గురైన ఆరెపల్లి మోహన్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆ పార్టీలో చేరేందుకు ఆలోచించిన పరిస్థితులు సానుకూలంగా లేక పోవడంతో ప్రయత్నాలు విరమించుకున్నారు. ప్రస్తుతం ఆయన చేరికకు కాంగ్రెస్ పార్టీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది శుక్రవారం జిల్లాకు చెందిన మంత్రి పొన్నం ప్రభాకర్ తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి దీపా దాస్ మున్షీ, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ సెక్రటరీ, తెలంగాణ వ్యవహారాల సహ ఇన్చార్జి రోహిత్ చౌదరి, డిసిసి అధ్యక్షుడు మానకొండూరు శాసనసభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ సమక్షంలో ఆయన కాంగ్రెస్ లో చేరారు. ఆరేపల్లి మోహన్ పేరును పెద్దపల్లి లోక్సభ స్థానం నుంచి అభ్యర్థిగా ఎంపిక చేయడానికి అధిష్టానం పరిశీలించే అవకాశం ఉన్నదని ప్రచారం జరుగుతున్నది. ఈ స్థానం నుంచి గడ్డం వంశీకృష్ణను అభ్యర్థిగా ఎంపిక చేసిన నియోజకవర్గంలో మెజారిటీ దళిత ఓట్లు ఉన్న మాదిగ సామాజిక వర్గం ఆయన అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తున్నది నియోజకవర్గంలో ఆ సామాజిక వర్గానికి చెందిన పెద్దపల్లి టికెట్ ను తమ సామాజిక వర్గానికి ఇవ్వాలంటూ ఆందోళనలు చేపడుతూ వస్తున్నారు. శుక్రవారం ఢిల్లీలో ఈ సామాజిక వర్గానికి చెందిన ప్రజా సంఘాల జేఏసీ అధ్యక్షుడు గజ్జల కాంతం కే అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. మాదిగ సామాజిక వర్గం నుంచి వస్తున్న డిమాండ్ నేపథ్యంలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఒకరి కైనా అవకాశం కల్పించాలని ఆలోచన కాంగ్రెస్ అధిష్టానం వచ్చినట్లు ప్రచారం జరుగుతుంది. ఇదే సమయంలో ఆరేపల్లి మోహన్ కాంగ్రెస్ పార్టీలో చేరడానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఆయనకు అవకాశం కల్పిస్తున్నారా అన్న చర్చకు తెరతీసింది. ఇప్పటికే ఈ సామాజిక వర్గానికి చెందిన గజ్జల కాంతం, చెలిమెల సుగుణకుమారి, వరప్రసాద్, ఆసంపల్లి శ్రీనివాస్, పెరిక శ్యామ్ టికెట్ ఆశిస్తున్నారు. ఇప్పుడు ఆ వరుసలో ఆరేపల్లి మోహన్ కూడా చేరారు. మోహన్ కు పెద్దపల్లి టికెట్ కాకపోయినా క్రియాశీల పదవినే కట్టబెట్టే అవకాశం ఉన్నదని తెలుస్తుంది.

## మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించండి

### ఎమ్మెల్యేకు అంబేద్కర్ సంఘం వినతి



గోదావరిఖని, మార్చి 29 (ప్రజా జ్యోతి): రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్, సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్తంగా విజ్ఞప్తి చేశాయి.శనివారం అసోసియేషన్ నాయకులు గోదావరిఖని లో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కు వినతి పత్రం అందజేశారు.ప్రతి సంవత్సరం నిర్వహించిన విధంగానే ప్రభుత్వ పరంగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు తగిన ఆదేశాలను ఇవ్వాలని కోరారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించి పూల బోకే అందజేశారు. ఏప్రిల్ 5న మాజీ ఉప ప్రధాని దివంగత బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి, ఏప్రిల్ 11న మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి, ఏప్రిల్ 14న రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవ కార్యక్రమాలకు పూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వింత పత్రం అందజేసిన వారిలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ సలహాదారులు పులిమోహన్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య, కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేష్, పెద్దెల్లి తేజస్విని ప్రకాష్, మాజీ కార్పొరేటర్ బొమ్మక శైలజ రాజేష్,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, జిల్లా కో కన్వీనర్ ఇరుగురాల కృష్ణయ్య, దుబాసి బొందయ్య,రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ బూడిద మహేందర్, కో కన్వీనర్ గొర్రె నర్సింగరావు, సభ్యులు బొంకూరి పవన్ కుమార్ సాయి, సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు, కోల కనకయ్య, మాల జంగం నాయకులు చిత్తరి సదానందం పాల్గొన్నారు.

## మెనిఫెస్టో కమిటీ చైర్మన్ గా శ్రీధర్ బాబు నియమకం పట్ల హర్షం



మంథని రూరల్, మార్చి (ప్రజా జ్యోతి) : పార్లమెంటు ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ జాతీయ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ గా రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును నియమించడం పట్ల మంథని మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎరుకల సురేష్ హర్షం వ్యక్తం చేశారు. గతంలో కర్ణాటక రాష్ట్రంలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి మంత్రి శ్రీధర్ బాబు కీలకమైన నిర్ణయాలు తీసుకుని పార్టీ గెలుపుకు కృషి చేశారన్నారు. తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో చైర్మన్ గా మంత్రి శ్రీధర్ బాబు రూపొందించిన మేనిఫెస్టో రాష్ట్రంలో భారీ మెజార్టీతో కాంగ్రెస్ ప్రభుత్వం విజయం సాధించిందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ దేశంలో అధికారాన్ని చేపట్టినందుకు శ్రీధర్ బాబు రూపొందించే పథకాలు ప్రజలకు ఆచరణ యోగ్యంగా ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం శ్రీధర్ బాబును మేనిఫెస్టో చైర్మన్ గా నియమించడం పట్ల మంథని నియోజకవర్గ ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని ఎరుకల సురేష్ పేర్కొన్నారు.

## ఓటు హక్కు వినియోగంపై కళ ప్రదర్శనలు



సిరిసిల్ల, మార్చి 30, (ప్రజాజ్యోతి): భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటు హక్కు వినియోగంపై, ప్రతి ఒక్కరికి తమ ఓటు విలువను తెలిపే విధంగా గ్రామీణ, పట్టణ ప్రాంత ఓటర్లకు చైతన్యం కల్పించడానికి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ వారి ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళకారుల బృందాలచే కళ ప్రదర్శన ఇవ్వడం జరుగుతుంది. అందులో భాగంగా శనివారం సిరిసిల్ల పట్టణంలోని కొత్త బస్టాండ్ ఎదురుగ సినారే కళామందిర్ దగ్గర తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు తమ కళా ప్రదర్శనను ప్రదర్శించారు. ఆటపాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఓటు హక్కు మన అందరి హక్కు అని, రాజ్యాంగం ద్వార కల్పించిన ఓటు హక్కును భారత దేశంలోనీ పౌరులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కళాకారులు అవగాహన కల్పించారు.తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఓటర్లు విధిగా తమ ఓటు హక్కు వినియోగించుకొని రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించాలని ఆట పాటల ద్వారా కళ ప్రదర్శనను ఇచ్చి ప్రజలలో ఓటు హక్కు పై ప్రజలకు అవగాహనను కల్పించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు, జిల్లా సాంస్కృతిక సారధి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎడమల శ్రీదర్ రెడ్డి,ఉపాధ్యక్షులు శ్రీరాముల రామచంద్రం, గడ్డం శ్రీనివాస్, వంతడుపుల గణేష్, గుగ్గిళ్ల పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అడిషనల్ కలెక్టర్



మల్యాల, మార్చి 30 (ప్రజాజ్యోతి) : మల్యాల మండలం రామన్నపేట గ్రామంలో శనివారం అడిషనల్ కలెక్టర్ రాంబాబు సెర్ప్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.రైతులకు ఇబ్బంది కలగకుండా సకాలంలో వడ్ల కొనుగోలు చేయాలని స్థానిక అధికారులకు ఆయన సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రాంబాబు,డిఆర్డిఓ సంపత్ రావు,డీఎస్ఓ వెంకటేశ్వర రావు,డిఎం హోథి రావు,అడిషనల్ డిఆర్డిఓ చరణ్ డీపీఎం విజయభారతి,ఎమ్మార్వో మునీందర్, ఆర్ఐ తిరుపతి,ఏపిఎం సెంటర్ ఇంచార్జి గంగరాజం,సీసీ కృష్ణమోహన్,ఏఈఓ ప్రశాంత్,ఫుడ్ ఇన్స్పెక్టర్ స్వామి, పుష్ప,లహరి, కమిటీ సభ్యులు,మహిళలు,రైతులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్, బీజేపీలకు షాక్...

**-కాంగ్రెస్ కండువా కప్పుకున్న**
**దేశిని స్వప్న కోటి, నేరెళ్ళ మ హేందర్ గౌడ్**
**-మంత్రి పొన్నం సమక్షంలో చేరిక**

ప్రజాజ్యోతి / హుజూరాబాద్ : బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు షాకిచ్చారు ఆయా పార్టీల నాయకులు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి, బీజేపీ పార్టీకి చెందిన చెల్పూర్ మాజీ సర్పంచ్ నేరెళ్ళ మహేందర్ గౌడ్లు తమ పార్టీ సభ్యత్వాలకు రాజీనామా చేసి శనివారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. వీరిని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వీరితో పాటు మాజీ ఉప సర్పంచ్ దేశిని శ్రీనివాస్, బీఆర్ఎస్ నేతలు ఉడత వెంకటేష్, లడే రామారావు, మాల సంఘం మండల అధ్యక్షులు రాంబాబు, రజక సంఘం అధ్యక్షులు ఒజ్జ శ్రీనివాస్, మటేటి రాజ్ కు మార్, సురేష్, దేవరాజ్, రామచంద్రం, వెంకటేశ్వర్లు, ఖలీల్లు కాంగ్రెస్ పార్టీలో చేరగా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొల్లూరు కిరణ్, సమ్మెట సంపత్, దొంత రమేష్, మల్లబాబు, దుబాసి బాబు, జంగ అనిల్తో పాటు తదితరులు పాల్గొన్నారు.

### తాను పార్టీ మారితే లక్ష్య సాధన కోసం-
## అదే ఇతరులు మారితే పిరికిపందలా

**బీఎస్పీ వేములవాడ నియోజకవర్గ కన్వీనర్-గసికంటి అరుణ్**




రాజన్న సిరిసిల్ల, మార్చి 30, (ప్రజాజ్యోతి): ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్తాను పార్టీ మారితే లక్ష్య సాధన కోసం, అదే ఇతరులు మారితే పిరికిపందలా అనిబీఎస్పీ వేములవాడ నియోజకవర్గ కన్వీనర్ గసికంటి అరుణ్ అన్నారు. నీరు గారుతున్న ఆశయాలకు ప్రాణం పోసినట్టుగా వ్యవహరించి బహుజనుల రాజ్యాధికార దిశగా అడుగులు ముందుకు వేయిస్తూ బహుజనుల మరో ఆశాజ్యోతిగా లక్ష్య సాధనకై పూనుకున్న మహానుభావుడిగా భావించి వెంట నడిచిన బహుజన బిడ్డలను కాదని దొరల పెత్తన పాలనపై వ్యతిరేక పోరాటం చేసినట్టుగా నటించి చివరకు అదే దొరల కాల్ల ముందు సాగిల పడ్డ ఆ రోల్ మోడల్ నాయకుడు ఎవరని ప్రశ్నించారు. అనుక్షణం తన వెంట నడిచిన బహుజనులను, పార్టీ యొక్క సిద్ధాంతాలను కాదని అర్ధాంతరంగా పార్టీ విడిచి వెళ్లిపోతే ఆ బాధ ఏంటో ప్రతీ బహుజన గుండెను అడిగితే తెలుస్తుందన్నారు. బహుజనుల మనోభావాలు దెబ్బతీసే విధంగా స్వప్రయోజనాల కోసం పార్టీ మారి అందులోని నాయకులు మాత్రం బయటకు వెళ్తే వారిపై ఆక్రోశం వెళ్లగక్కుతున్నాడన్నారుమ్ ఈ ఆక్రోషం ఆవేదన బహుజనుల పార్టీలో లేకనా, తాను చేస్తే లక్ష్య సాధన కోసం అదేపని ఇతరులు చేస్తే ద్రోహమా? గురివింద నీతి పాటించి నట్టుగా ఉంది మీ వ్యవహారం, ఏది ఏమైనా బహుజనుల రాజ్యాధికార దిశగా మాన్యశ్రీ కాన్షిరాం, గౌరవనీయ మాయావతి ప్రేరణతో బహుజన సమాజ్ పార్టీ పనిచేస్తుందె తప్ప అర్ధాంతరంగా పార్టీని వీడే వారి గురించి ఆలోచించదు వెనకడుగు వేయదని గంటాపథాంగ తెలియపరుస్తున్నామన్నారు.

# తెరాస, బిజెపి పార్టీలు నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపించలేకపోయాయి

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో**
**షుగర్ ఫ్యాక్టరీని తెరిపించి తీరుతాం ...**
**నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి టి జీవన్ రెడ్డి**



మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 30 ( ప్రజా జ్యోతి) : తెరాస బిజెపి పార్టీలు ముత్యం పేట్ నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపించ లేకపోయాయని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిజం షుగర్ చక్కెర ఫ్యాక్టరీని తెరిపించి సత్తా చాటుతామని ఎమ్మెల్సీ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి టి. జీవన్ రెడ్డి పేర్కొన్నారు శనివారం మెట్ పల్లి పట్టణంలో లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ఆయనమాట్లాడారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 3వ సారి పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్నయా న్నారు.నిజం చక్కర కర్మాగారం ప్రేవేట్ పరంగా కొనసాగుతోందన్నారు. అప్పటి ఎంపీగా కొనసాగిన కల్వకుంట్ల కవిత షుగర్ ఫ్యాక్టరీని ప్రారంభం చేయలేదు కదా ఫ్యాక్టరీ వైపు కన్నెత్తి చూడలేదని ఎద్దేవా చేశారు.2014 –2018 ఎంపీ కవిత తెరాస పార్టీ లో ఉన్న 2019– 2023 ఎంపీ గా ఉన్న ఎంపీ అరవింద్ లు చక్కర ఫ్యాక్టరీని ప్రారంభించలేకపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 100 రోజుల లో ఏ రాజకీయ పార్టీలు, ఏ ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను 100 రోజులో చేయలేకపోయారుకాని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 50% చేసామని ఆయన ఈసందర్భంగాఅభివర్ణించారు5లక్షల రూపాయల తో ఇల్లు నిర్మాణం చేసుకోడానికి 5లక్షల రూపాయలు మంజూరుచేస్తున్నామన్నారు. రాహుల్ గాంధీ కరీంనగర్ పర్యటన సందర్భంగా నిజం చక్కర ఫ్యాక్టరీ ఓపెన్ చేస్తామని హామీ ఇచ్చారన్నారని తెలిపారు.రేవంత్ రెడ్డి పాదయాత్ర లో భాగంగా ముత్యంపెట్ లో నిజం సుగర్ ఫ్యాక్టరీ వద్ద బస చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నిజం సుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తామని హామీ ఇచ్చారన్నారు.రబి ప్రారంబానికి 90 టీఎంసీ లు వుండవలసింది కేవలం 70 టీఎంసీ లు ఉన్నాయని దీనికి తెరాస ప్రభుత్వం వైఫల్యమే కారణమన్నారు. పంటలు కాపాడే బాధ్యత ప్రభుత్వంపై ఉంటదని, పసాల్ బీమా అమల్లోకి తేకపోవడంతో నష్ట పరిహారం ఇవ్వలేకపోతున్నామని అన్నారు. రైతులకు 2 లక్షల రూపాయల ఋణ మాఫీ చేస్తామన్నారు. ఏది ఏమైనప్పటికీ ప్రజలందరూ కాంగ్రెస్ వైపు చూస్తున్నారని కాంగ్రెస్ చేస్తున్న సంక్షేమ పథకాలకు మద్దతిస్తున్నారని ఆయన పేర్కొన్నారు ప్రజల మద్దతు కాంగ్రెస్ పార్టీకి మెండుగా ఉందని ఆయన మనో గతాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు జట్టి లింగం, కాటిపల్లి శ్రీనివాస్ రెడ్డి, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మె అజీమ్, మహమ్మద్ షాకీర్, షేక్ ఇమామ్ ,అందే మారుతి జెట్టి లక్ష్మణ్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ దవాఖానకు, ప్రభుత్వ పాఠశాలకు
## వాటర్ ప్యూరిఫైర్ లను అందించిన ప్రభాత్ సీడ్స్ కంపెనీ

**రైతుల ఆరోగ్యమే ప్రభాత్ సీడ్స్ కంపెనీ లక్ష్యం**




జమ్మికుంట, మార్చి30 ( ప్రజా జ్యోతి): రైతులకు మంచి విత్తనాలు అందించడం తో పాటు రైతులకు,సమాజానికి, విద్యార్థుల కు మంచి ఆరోగ్యం కూడా అందించాలనే లక్ష్యం తో సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రభాత్ అగ్రి బయో లిమిటెడ్ సీడ్స్ కంపెనీ ప్రభుత్వ దవాఖానకు, ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ప్యూరిఫైర్ లను అందించినట్లు కంపెనీ ప్రతినిధులు డి ఆర్ యం పొలోజు రమేష్ తెలిపారు... ఈ సందర్భంగా డి ఆర్ యం పొలోజు రమేష్ మాట్లాడుతూ హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, ఇల్లందకుంట మండలంలోని రాచపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కెంట్ వాటర్ ప్యూరిఫైర్ లను అందించమని అన్నారు..రైతులకు నాణ్యమైన విత్తనాలనే కాదు రైతుల యొక్క ఆరోగ్యాలు కూడా బాగుండాలనే ఉద్దేశ్యంతో మంచి నీరే మంచి ఆరోగ్యన్నీ అందిస్తుందని ప్రభాత్ అగ్రి బయో లిమిటెడ్ సీడ్స్ కంపెనీ కెంట్ వాటర్ ప్యూరిఫైర్ లను అందించిందన్నారు..విద్యార్థులకు కూడా మంచి త్రాగునీరు అందించి వారి ఆరోగ్యానికి బాసటగా నిలవాలని పాఠశాలలో కూడా వాటర్ ప్యూరిఫైర్ అందించామని తెలిపారు.. భవిష్యత్తు లో కూడా ప్రభాత్ అగ్రి బయో లిమిటెడ్ సీడ్స్ కంపెనీ సామాజిక బాధ్యత లో భాగంగా ఉచిత మెగా వైద్య శిబిరం కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ మౌనిక, చెల్పూర్ మాజీ సర్పంచ్ నేరెళ్ళ మహేందర్,హాస్పిటల్ సిబ్బంది, రాచపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుమారస్వామి,ఉపాధ్యాయులు,విద్యార్థులు, రెండు గ్రామాల ప్రజలు,కంపెనీ ప్రతినిధులు ఎస్ ఓ. మైపాల్,వెంకటేష్, అనిల్ పాల్గొన్నారు..






## పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరికలు

బీరుపూర్ (సారంగాపూర్), మార్చి 30 (ప్రజాజ్యోతి): బీరుపూర్ మండలం మంగేళ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బనుక శంకర్ మాజీ ఎంపీటీసీ గురునాథం లస్మయ్య సింగిల్ విండో డైరెక్టర్ మండాటి సాగర్ మాజీ సింగిల్ విండో డైరెక్టర్ బూస మల్లేష్ 50 మంది కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీని వీడి ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి సారంగాపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షుడు గుడిసే జితేందర్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుంది

**ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**



మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 30 ( ప్రజా జ్యోతి) : కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందనిప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్ సాయి శ్రీనివాస హాస్పిటల్ లో మర్యాదపూర్వకంగా అయినను కలవడం జరిగింది. ఈ సందర్భంగా వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని చూస్తూ రాష్ట్ర ప్రజానీకం కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితులవుతున్నారని ఆయన మనోగతాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ ఇచ్చిన తేనేటి విందును స్వీకరించారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ మేనేజ్మెంట్ డాక్టర్ అవుట్ల లక్ష్మణ్, రాష్ట్ర మైనార్టీ నాయకుడు అబ్దుల్ ఆఫీస్ ,మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ రాజు, పట్టణ కార్యదర్శి కంబ సురేష్ లతో పాటు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన నలుగురు ఏఎస్సైలు

**వీడ్కోలు పలికిన పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి**

కరీంనగర్, మార్చి 30, (ప్రజాజ్యోతి): కరీంనగర్ కమీషనరేట్ లో అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్స్ గా పనిచేస్తూ, పదవీకాలం ముగిసిన నలుగురు ఏఎస్సై లు మొహమ్మద్ నూరుద్దీన్ స్పెషల్ బ్రాంచ్, మొహమ్మద్ బషీరుద్దీన్ మానకొండూర్ పోలీస్ స్టేషన్, సయ్యద్ మొయినుద్దీన్ ఆర్మ్డ రిజర్వు విభాగం, పి చంద్రా రెడ్డి హుజురాబాద్ పోలీస్ స్టేషన్ నుండి సుదీర్ఘ కాలం పోలీసు శాఖకు సేవలందించి శనివారం నాడు పదవి విరమణ పొందారు. కమీషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలు నందు ఈ కార్యకరం నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి మాట్లాడుతూ ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ అనివార్యమన్నారు. ఎన్నో సవాళ్లతో కూడుకుని వున్న పోలీస్ ఉద్యోగం సంపూర్ణంగా చేసి పదవి విరమణ పొందడమే గొప్ప విజయం అన్నారు. విరమణ పొందుతున్న అధికారులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. అనంతరం పదవి విరమణ పొందుతున్న అధికారులకు కమీషనర్ గారి చేతుల మీదుగా పూలమాలవేసి శాలువాతో సత్కరించారు. వారికి జ్ఞాపికలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఏ లక్ష్మీ నారాయణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ముని రామయ్య , రిజర్వు ఇన్స్పెక్టర్లు, శ్రీధర్ రెడ్డి (వెల్ఫేర్), సురేష్ (అడ్మిన్), కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై మామిడి సురేందర్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





## కరీంనగర్ లోక్ సభ స్థానం కల్పించాలి

**మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం**


గంభీరావుపేట మార్చి 30 (ప్రజా జ్యోతి) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం కరీంనగర్ లోక్ సభ స్థానాన్ని వారికి కల్పించాలని కోరినట్లు తెలిపిన. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ శాసన సభ్యులు కటకం మృత్యుంజయం

## కలెక్టర్ కు ఫిర్యాదు

కోనరావుపేట మార్చి 30 (ప్రజాజ్యోతి): కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ పౌర మానవ హక్కుల సంస్థ రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, వరంగల్ జోనల్ సెక్రెటరీ నెవూరి రత్నాకర్, రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామపంచాయతీ రికార్డులను తనిఖీ చేయుటకు దరఖాస్తు చేసుకున్నాడు. సమాచార హక్కు చట్టాన్ని లెక్కచేయకుండా మండల పంచాయతీ అధికారి సమాచార హక్కు చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ తప్పుడు అసంపూర్ణ సమాచారం ఇచ్చాడని, తన విధుల పట్ల అలసత్వంగా వ్యవహరించాడని రత్నాకర్ శనివారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతికి,జిల్లా పంచాయితీ అధికారికి ఫిర్యాదు చేశాడు. సమాచార హక్కు చట్టంలో పొందు పరిచినా దాని ప్రకారం అతనికి పూర్తి సమాచారం అందేలా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని ఆయన ఫిర్యాదులో కోరాడు.

## హనుమాన్ జయంతి ఉత్సవాల ఏర్పాట్లకు వినతి పత్రం





మల్యాల, మార్చి 30 (ప్రజాజ్యోతి) : మల్యాల మండలం ముత్యంపేట గ్రామం లోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కొండగట్టులో రాబోయే చిన్నహనుమన్ జయంతి,పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆలయ ఈవో చంద్రశేఖర్ కు హిందూ వాహిని ఆధ్వర్యంలో శనివారం వినతి పత్రం సమర్పించారు. అంజన్న పుణ్యక్షేత్రంలో చిన్న హనుమాన్ పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలకు ఇతర రాష్ట్రాల నుంచి కూడా దీక్ష స్వాములు భక్తులు అధిక సంఖ్యలో వస్తారు కాబట్టి భక్తులకి సౌకర్యాలు ఏర్పాట్లలో నిర్లక్ష్యం లేకుండా చర్యలు తీసుకోవాలని,మరియు ఆలయ పరిధిలోని దేవతా విగ్రహాల రూపు రేఖలు విరిగిపోయి కళావిహీనంగా కనపడుతున్నాయి.శిల్పుల ద్వారా మరమ్మత్తులు చేసి నూతనంగా ఆధ్యాత్మికత ఉట్టిపడేలా చర్యలు తీసుకోవాలని హిందూ వాహిని కొడిమ్యాల అధ్వర్యంలో కోరారు. మండల అధ్యక్షుడు కోల సురేందర్,వాసు,అనిల్,సురేష్ మహిందర్ సభ్యులు పాల్గొన్నారు.





# ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**
**ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాల ఏర్పాటుకు కట్టుదిట్టమైన చర్యలు**
**పోస్టల్ బ్యాలెట్ ఓట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**

పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజా జ్యోతి), మార్చి –30: పార్లమెంట్ ఎన్నికలలో విధులు నిర్వహించే ప్రతి ఉద్యోగికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పించాలని రాష్ట్రప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శనివారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యంపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ ముగిసిన వెంటనే సదరు ఉద్యోగులందరికీ తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ అందించే దిశగా అవసరమైన మేర అదనపు ఫారం 12 లు సిద్ధం చేసుకోవాలని, ఎన్నికల సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించే సమయంలో అవసరమైన మేర కంప్యూటర్లు ఏర్పాటు చేసి ఫారం 12 లు అందజేసి ఉద్యోగి ఆప్షన్ తీసుకోవాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది సమర్పించిన ఆప్షన్ ల ప్రకారం ఏ ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద తమ ఓటు హక్కు వినియోగించుకోవాలో అనే అంశం ఎస్ఎంఎస్ ద్వారా పంపడం జరుగుతుందని, ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం ప్రత్యేక సాధారణ సెలవు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి జిల్లాలో ఉద్యోగుల నుంచి ఫారం 12 తీసుకొని ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు ఒక ప్రత్యేక అధికారిని కేటాయించాలని, ఆన్ లైన్ లో నమోదు చేసిన ఫారం 12 లు సంబంధిత పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారుల వద్దకు వెళ్తాయని అన్నారు. పార్లమెంట్ నియోజకవర్గం హెడ్ క్వార్టర్ లో మే 3న, పార్లమెంట్ పరిధి లోని అసెంబ్లీ సెగ్మెంట్లలో మే 4 నుంచి మే 8 వరకు ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసి పోస్టల్ బ్యాలెట్ ఓట్లు స్వీకరించాలని తెలిపారు. పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారికి ఫారం 12 సమర్పించి ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది తమ ఓటు హక్కు పోస్టల్ బ్యాలెట్ ద్వారా పొందవచ్చని తెలిపారు. భారత ఎన్నికల కమీషన్ అత్యవసర సేవలలో పాల్గొనే సిబ్బందికి సైతం ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించిందని అన్నారు. అత్యవసర సేవలలో పాల్గొనే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ కోసం రిటర్నింగ్ అధికారికి ఏప్రిల్ 23 లోపు ఫారం 12డి సమర్పించాలని, సదరు దరఖాస్తులను పరిశీలించి రిటర్నింగ్ అధికారి ఏప్రిల్ 24 నాడు ఆమోదించిన దరఖాస్తులకు ఎస్ఎంఎస్ ద్వారా ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రంపై సమాచారం అందిస్తారని, మే 3 నుంచి మే 8 వరకు ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద వారి ఓటు హక్కు వినియోగించుకోవచ్చని అన్నారు. 85 సంవత్సరాల పైబడిన సీనియర్ సిటిజెన్లకు, దివ్యాంగులకు ఇంటి వద్దనే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాన్ని ఎన్నికల కమీషన్ ప్రవేశపెట్టిందని, ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించు కోవాలనుకునేవారు ఏప్రిల్ 23 లోపు ఫారం 12 డి సమర్పించాలని అన్నారు. రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో దరఖాస్తులను పరిశీలించి ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకునే అర్హులను ఏప్రిల్ 25 నాటికి ఎంపిక చేస్తారని, ఏ.ఆర్.ఓ లు షెడ్యూల్ రూపొందించి బూత్ స్థాయి అధికారుల ద్వారా ఇంటికి వచ్చే షెడ్యూల్ సమాచారం ఓటర్లకు అందించడం జరుగుతుందని అన్నారుమే 3 నుంచి మే 6 వరకు మొదటి దశ , మే 8న రెండవ దశ ఇంటి వద్ద పోలింగ్ పూర్తి చేయడం జరుగుతుందని, ఇంటి వద్ద పోలింగ్ కు వెళ్లే సమయంలో పోలింగ్ సిబ్బంది వీడియో గ్రాఫర్ తప్పనిసరిగా వెళ్తారని, రాజకీయ పార్టీలకు సైతం సమాచారం అందించడం జరుగుతుందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ, ఎన్నికల విధి నిర్వహణ కారణంగా పోలింగ్ రోజు ఓటు వేసే అవకాశం లేని ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్స్ సదుపాయం కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల నిర్వహణ నిర్వర్తించేందుకు జిల్లాలో వినియోగించే ప్రతి సిబ్బందికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 85 ఏళ్ళ వయస్సు గల వారు, దివ్యాంగులు దరఖాస్తు చేసుకుంటే వారి ఇంటి వద్దకు పోలింగ్ అధికారులు వచ్చి ఓటు వేసే అవకాశం కల్పిస్తారని ఏ తేదీ ఏ సమయంలో వచ్చేది ముందుగానే సమాచారం ఇవ్వాలని అధికారులకు సూచించారు.పోస్టల్ బ్యాలెట్లు, ఇంటి వద్ద ఓటింగ్ పొందడానికి ఫారం 12 డీ లను రిటర్నింగ్ అధికారికి ఏప్రిల్ 23 లోపు సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. ఎన్నికలలో విధులు నిర్వహించే ఉద్యోగికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించే విధంగా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు హనుమా నాయక్, బి.గంగయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు, ఏ.ఓ. శ్రీనివాస్, డి.టి. ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# కడియం శ్రీహరి, కేకే చరిత్ర హీనులు

**కాంగ్రెస్, బీజేపీకి అభ్యర్థులు కరువు**
**చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్**



కరీంనగర్, మార్చి 30, (ప్రజాజ్యోతి): పదేండ్ల పాటు బిఆర్ఎస్ లో అనేక పదవులు అనుభవించి ఇప్పుడు పార్టీ మారిన కడియం శ్రీహరి, కేకే కేశవ రావులు తల్లిపాలు తాగి రొమ్ము గుద్దే ద్రోహలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ అన్నారు. కరీంనగర్ ఎమ్మెల్యేగంగుల నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించి పార్టీ మారిన కడియం శ్రీహరి కేకే లపై నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవకాశవాదులు పార్టీని వీడినంత మాత్రాన జరిగే నష్టమేమీ లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కేకే ను ఆయన కుటుంబాన్ని అవమానిస్తే కెసిఆర్ వారిని చేరదీసి అందలమెక్కించారని, కడియం, కేకే కేశవరావుకు కేసిఆర్ పునర్జన్మ ఇచ్చాడని, ఆనాడు కెసిఆర్ తోనే తెలంగాణ సాధ్యమని అబద్ధాలు పలికి నేడు అధికారం కోసం తిరిగి కాంగ్రెస్లోకి వెళ్లారని ధ్వజమెత్తారు. ఎవరెన్ని కుట్రలు చేసినా ఉద్యమ పార్టీ బీఆర్ఎస్‌ను ఏమీ చేయలేరని స్పష్టం చేశారు. బీజేపీ, కాంగ్రెస్‌కు అభ్యర్థులు కరువయ్యే బీఆర్ఎస్ నుంచి చేర్చుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ లో వెంటిలేటర్ మీద ఉన్న కేశవరావును కేసీఆర్ ఆదరించి ఉన్నత పదవులు కట్టబెట్టారని, ఆయన బిడ్డ విజయలక్ష్మిని గ్రేటర్ హైదరాబాద్ మేయర్‌ను చేశారని, టిడిపిలో ఎమ్మెల్యేగా ఓడిపోయిఎలాంటిపదవులు లేని కడియం శ్రీహరిని పిలిచి మంత్రినిచేసారని అన్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే రాజయ్యను కాదని ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి గెలిపించుకున్నారని, లోకసభ ఎన్నికల్లో సిట్టింగ్ ఎంపీ పసునూటి దయాకర్, ఆరూరి రమేష్ వంటి హేమా హేమీలను కాదని ఆయన కూతురు కావ్యకు ఎంపీ టికెట్ ఇచ్చారని గుర్తు చేశారు. అలాంటి వారు స్వార్థం కోసం పార్టీ మారి నమ్మక ద్రోహులుగా మిగిలిపోయారని దుయ్యబట్టారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డైరెక్షన్ లో ఆయన శిష్యుడురేవంత్ రెడ్డి నడుచుకుంటున్నాడని, దానిలో భాగమే పాత తెలుగుదేశం క్యాడర్ ను తిరిగి కాంగ్రెస్ లోకి చేర్చుకుంటున్నాడని విమర్శించారు. రేవంతు సర్కార్ ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని, అధికారంపై దృష్టి పెట్టాల్సిన రేవంత్ రెడ్డి గేట్లు తెరిచామంటూ ఇతర పార్టీ నేతలను తమ పార్టీలకు చేర్చుకుంటున్నాడని, పార్టీలో చేర్చుకోవడం కాదు సాగు తాగునీరు కోసం గేట్లు తెరవాలని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్లా హరిశంకర్, యువత అధ్యక్షులు దీకొండ కుల్దీప్ వర్మ, మైనార్టీ ప్రెసిడెంట్ షౌకత్ అలీ, మాజీ గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్, నాయకులు ఆరె రవి, పబ్బతి శ్రీనివాస్ రెడ్డి, ఓద్నాల రాజు, బొంకూరి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్స్ ఉచిత శిక్షణకు ఏప్రిల్ 1న ధృవపత్రాల పరిశీలన

**జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి నాగలైశ్వర్**



పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), మార్చి –30:జిల్లాలో గ్రూప్ ఉచిత శిక్షణకు ఎంపికైన షెడ్యూల్ కులాల నిరుద్యోగ యువతీ, యువకుల ధ్రువపత్రాల పరిశీలన ఏప్రిల్ 1న జరుగుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం.నాగలైశ్వర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లా షెడ్యూల్డ్ కులాల నిరుద్యోగ యువతీ, యువకులకు ఉచితంగా గ్రూప్స్ I, II, III& IV లలో స్పెషల్ ఫౌండేషన్ కోర్స్ లో రాష్ట ప్రభుత్వం శిక్షణ ఇవ్వడం జరుగు తుందని, ఎంపిక కాబడినటువంటి షెడ్యూల్డ్ కులాల యువతీ, యువకులకు మూడు నెలల పాటు ఉచిత శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. గ్రూప్ శిక్షణకై ఎంపికైన యువతీ, యువకుల ధ్రువ పత్రాల పరిశీలన ఏప్రిల్ 1న అయ్యప్ప స్వామి గుడి ప్రక్కన ఉన్న సహాయ సాంఘిక సంక్షేమ అధికారి కార్యాలయం, పెద్దపల్లి నందు ఉదయం 11 గంటలకు జరుగు తుందని, కావున అభ్యర్థులు సకాలంలో హాజరై తమ ధృవ పత్రాలను పరిశీలనకై సమర్పించాలని ఎం. నాగలైశ్వర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ఎన్ సి డి పోర్టల్ యాప్ పై అవగాహన

కోనరావుపేట మార్చి 30 (ప్రజాజ్యోతి):ఒకరి నుండి మరొకరికి సంక్రమించని వ్యాధులు రక్తపోటు, మధుమేహం, రొమ్ము క్యాన్సర్, నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, కలిగిన వ్యక్తుల వివరాలను నమోదు చేసేందుకు ఎన్ సి డి పోర్టల్ యాప్ ను ఉపయోగించే విధానంను గూర్చి రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ఏఎన్ఎం లకు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లకు శిక్షణ ఇస్తున్నామని, కోనరావుపేట మండల వైద్యాధికారి వేణుమాధవ్ అన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి సాంఘిక శాస్త్రం పరీక్షకు 7,716 మంది హాజరు

**డి.ఈ.ఓ.- డి.మాధవి**

పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజా జ్యోతి), మార్చి –30: 10వ తరగతి సాంఘిక శాస్త్రం పరీక్షకు 7,716 మంది విద్యార్థులు హాజరయ్యారని జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో శనివారం నిర్వహించిన పదవ తరగతి సాంఘిక శాస్త్రం పరీక్షలో 7,728 మంది విద్యార్థులకు గాను 7,716 మంది విద్యార్థులు హాజరు కాగా, 99.8 శాతం హాజరు నమోదు అయినట్లు తెలిపారు. మూడు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 15 పరీక్షా కేంద్రాలు, అసిస్టెంట్ కమీషనర్ పరీక్షల విభాగం మూడు పరీక్షా కేంద్రాలను, డిఈఓ. మూడు పరీక్షా కేంద్రాలను సందర్శించారనీ, మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని, సాంఘిక శాస్త్రం పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు, పదవ తరగతి పరీక్షలు సజావుగా నిర్వహించడంలో సహకరించిన అన్ని శాఖల అధికారులకు, మీడియా ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు డి.ఈ.ఓ. మాధవి ఆ ప్రకటనలో తెలిపారు.

## వ్యభిచార గృహలపై పోలీసుల దాడులు

**తహాశీల్దార్ ముందు వేశ్యల బైండోవర్**

వేములవాడ, మార్చి 30, (ప్రజాజ్యోతి): వేములవాడ డిఎస్పీ నాగేంద్ర చారి ఆధ్వర్యంలో శిశు సంక్షేమ అధికారులతో వేములవాడలో ఉన్న మహా లక్ష్మి వీధిలో ఉన్నటువంటి వ్యభిచార గృహలపై శనివారం దాడులు చేశారు. వ్యభిచారము నిర్వహిస్తున్నటువంటి కంసాని లక్ష్మి, వేములవాడ పట్టణానికి చెందిన కంసాని రోజా, కంసాని రోహిణి, కంసాని మంగ, నానావత్ దేవి, కంసాని లత, కంసాని ఉదయశ్రీ, కంసాని భారతి, అంగోతు రోజా, భద్రాద్రి కొత్తగూడెంకు చెందిన భూక్య పద్మ, కంసాని లత, వేములవాడ పట్టణానికి చెందిన కంసాని శ్రీమల, వేములవాడ పట్టణానికి చెందిన కామసాని ప్రియ, కంసాని రాజ్య లక్ష్మిలను పోలీస్ స్టేషన్ కి తీసుకువచ్చి, వేములవాడ తహసీల్దార్ ముందు బైండోవర్ చేశారు.

# బాధితుల పిర్యాదులకు వెంటనే స్పందించాలి

**ఫోక్సో, ఎస్సీ/ ఎస్టీ కేసులలో**
**త్వరితగతిన ఛార్జ్ షీట్ వేయాలి**
**నేరస్థులకు శిక్ష పడే విధంగా చేసి**
**కన్వెన్షన్ రేట్ పెంచాలి**
**పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.,**





పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి 30: సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రీయ పరిశోధనతో సమగ్ర విచారణ చేపట్టి నేరాల నియంత్రణ చేసి చట్టపరంగా సమగ్ర సాక్ష్యాధారాలతో నేరస్థులకు శిక్ష పడేవిధంగా కృషి చేయాలని అధికారులకు రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్ (ఐజీ) సూచించారు. శనివారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోనీ డీసీపీ లు, ఏసీపీ లు, సీఐ, పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ అధికారులతో కమీషనరేట్ కార్యాలయంలో యు ఐ కేసులు, గ్రేవ్ యు ఐ లాంగ్ పెండింగ్లో కేసుల పరిష్కారం, ఎస్సీ ఎస్టీయుఐ కేసులు, విమెన్ ఎగైనెస్ట్ కేసులు, ఫోక్సో కేసుల పరిష్కారం, ఎన్ డి పి ఎస్ యాక్ట్ కేసుల, ఎన్ హెచ్ ఆర్ సి, ఎస్ హెచ్ ఆర్ సి , మహిళా కమిషన్కు సంబంధించిన అప్పీల్ పిటిషన్ పెండింగ్ పై సమీక్షా సమావేశం నిర్వహించారు ఈసందర్భంగా సీపీ మాట్లాడుతూ..... అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ 60 రోజులలో పూర్తిచేసి కోర్ట్ లో చార్జిషీట్ వేయాలని సూచించారు.ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండడంతో పాటు పూర్తి పారదర్శకంగా కేసును ఇన్వెస్టిగేషన్ చేయాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రీయ ఆధారాలతో దర్యాప్తు చేయాలి తద్వారా చట్టపరిధిలో నిందితులకి కఠినమైన శిక్షలు పడేలా చూడాలని అన్నారు. బాధితుల పిర్యాదులకు, ప్రజా సమస్యలపై వెంటనే స్పందించాలి. ఓల్డ్ పెండింగ్ ఉన్న కేసులలో ఇన్వెస్టిగేషన్ త్వరగా పూర్తిచేసి త్వరగా డిస్పోజల్ చేయాలని లాంగ్ పెండింగ్ ఉన్న కేసులను రివ్యూ నిర్వహించి సంబంధిత అధికారులకు తగు సూచనలు సలహాలు చేశారు. ప్రతి సిడిపై లో ప్లాన్ అఫ్ యాక్షన్ ఉండాలని తెలిపారు. పెండింగ్ ఉన్న నాన్ బేలబుల్ వారెంట్స్ వెంటనే ఎగ్జిక్యూట్ చేయాలన్నారు. అదేవిధంగా రాబోయే ఎన్నికల సందర్భంగా పోలీసులు అందరూ ఎన్నికల సంఘం నియంత్రణలో, పర్యవేక్షణ మరియు క్రమశిక్షణకు లోబడి పని చేయాలని సూచించారు. ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికలు నిర్వహించ డానికి అధికారులందరూ సమిష్టిగా విధులు నిర్వహించాలి. ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల సంఘం సూచనల ప్రకారం బాధ్యతగా విధులు నిర్వర్తించాలని తెలియజేసారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సమస్యాత్మక వ్యక్తుల,రౌడీషీటర్ల కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ప్రజలంతా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా వారిలో భరోసా కల్పించే విధంగా పనిచేయాలని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అక్రమ మద్యం,నగదు రవాణాను నిరోధించడంలో భాగంగా చెక్ పోస్ట్ లలో విధులు నిర్వర్తించే సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు. అలాగే సరి హద్దు రాష్ట్రాల పోలీస్ అధికారులతో కాంటాక్ట్ లో ఉంటూ అక్రమ రవాణాను సంబందించిన సమచారం షేర్ చేసుకోవాలని, సరైన ఆధారాలు లేకుండా ఎవరైనా పరిమితికి మించి నగదును రవాణా చేస్తూ పట్టుబడితే ఎన్నికల నియమావళి ప్రకారం కేసుల నమోదు చేసి సీజ్ చేసిన నగదును సంబందిత శాఖా వారికీ అందచేయాలని తెలిపారు. ఎన్నికల సందర్భంగా మద్యం , నగదు అక్రమ రవాణ జరగకుండా ప్రత్యేక గస్తీ నిర్వహించి నిఘా ఉంచాలని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఎన్ఫోర్స్మెంట్ వర్క్ బాగా చేయాలని సూచించారు. ఈ సమావేశం లో పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్., మంచిర్యాల డీసీపీ అశోక్ కుమార్ ఐపిఎస్., అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, టాస్క్ ఫోర్స్ ఏసీపీ మల్లారెడ్డి, సిసిఎస్ ఏసీపీ వెంకటేశ్వర్లు,ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, ఏ ఆర్ ఏసీపీ సురేంద్ర, కమీషనరేట్ పరిధిలోని సీఐ, ఎస్ఐ లు పాల్గొన్నారు.

## క్రీడలలో మంచి ప్రతిభ కనబరిచిన బాలికలకు ప్రోత్సాహకం

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ**



పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), మార్చి –30:క్రీడలలో మంచి ప్రతిభ కనబరిచిన బాలికలను ప్రోత్సహించేందుకు వారికి నగదు బహుమతులు అందించామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అన్నారు. క్రీడలలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో నగదు ప్రోత్సాహక బహుమతినీ అందజేశారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లాడుతూ, బేటి బచావో, బేటి పడావో కార్యక్రమంలో భాగంగా క్రీడలలో ఆసక్తి చూపుతూ మంచి ప్రతిభ కనబరుస్తున్న జిల్లా విద్యార్థినులను ప్రోత్సహింలనే ఉద్దేశంతో బహుమతి క్రింద నగదు పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్ణయించామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో ఉన్న 14 మండలాల వారీగా జిల్లా విద్యాశాఖ అధికారి నేతృత్వం లో నిర్వహించిన క్రీడా పోటీలలో మంచి ప్రతిభ కనబరిచిన 14 మంది బాలికలను ఎంపిక చేసి ఒక్కొక్కరికి 3 వేల 300 రూపాయలు ప్రోత్సాహకం చొప్పున చెక్కులు అందించామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఏ.సురేష్, పి.ఈ.టీ ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శారీరకంగా,మానసికంగా ఆరోగ్యంగా ఉండాలి

**పిల్లలకు ఆరోగ్యం పై అవగాహన**



పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) మార్చి–30: పోషకాహారం తీసుకుంటూ శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉండాలని, అలాగే మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న, మానసిక వైద్యులు డా.మధుకర్ రెడ్డి అన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మదర్ తెరిసా ఇంజనీరింగు కళాశాలనందు బేటి బచావో, బేటి పడవ కార్యక్రమంలో భాగంగా మహిళ సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సు కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న మానసిక వైద్యులు డా.మధుకర్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మానసిక వైద్యులు డాక్టర్ మధుకర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లల మానసికంగా ధైర్యంగా ఉండలని, శరీరకంగా మానసికంగా ఆరోగ్యం వుంటేనే పూర్తి ఆరోగ్యంతో వున్నట్టు అని అన్నారు. వివిధ రకాల మానసిక సమస్యల గురించి, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి పిల్లలకు వివరించారు.అనంతరం మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న మాట్లాడుతూ పిల్లలకు రక్షణ చట్టాలు, పోక్సో చట్టం, హెల్ప్ లైన్ నంబర్లు, సఖి కేంద్రం సేవలు,పోష్ చట్టం, పి.సి. –పి.ఎన్.డి చట్టం, ఇతరులతో ఎలా వ్యవహరించలి, గుడ్, బ్యాడ్ టచ్ గుర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్,ఎం.ఎల్.హెచ్.పి అభినయ్,హెచ్.ఈ.మధుసూదన్,యుడిసి ప్రవీన్ కుమార్,కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## స్థానికేతర కాకా కుటుంబాన్ని తరిమి కొట్టండి

**పెద్దపల్లి బిజెపి ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్**

ధర్మపురి, (ప్రజా జ్యోతి), మార్చి 30: స్థానికేతర వెంకటస్వామి (కాకా) కుటుంబం తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి అయిదు వందల కోట్లు ఇచ్చి పెద్దపల్లి పార్లమెంటులో ఒకటి ఎంపీ రెండు ఎమ్మెల్యే టికెట్లను కొనుకున్నారని పెద్దపల్లి బిజెపి ఎంపీ అభ్యర్థి గౌమాస శ్రీనివాస్ ఆరోపించారు. ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ధర్మపురిలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఫై అయిదేళ్లుగా పెద్దపల్లి ప్రజలను వెంకటస్వామి కుటుంబం మోసం చేస్తున్నారని ఆరోపించారు. వెంకటస్వామి కుటుంబాన్ని తరిమి కొట్టకపోతే భవిష్యత్తులో కూడా మాల,మాదిగ, నేతకాని కులాల నుంచి ఎమ్మెల్యే, ఎంపిలు అయ్యే అవకాశం రాదని అన్నారు. వెంకటస్వామి కుటుంబం సామాజిక, రాజకీయ దోపిడి చేస్తున్నదని దుయ్యబట్టారు. గాంధీ కుటుంబంలో కూడా ముగ్గురికి టికెట్ ఇయ్యలేదని , కాని వెంకటస్వామి కుటుంబాన్నికి మాత్రం మూడు టికెట్లు తెచ్చుకున్నారని అన్నారు. తాను స్తానికున్నని కార్మిక కుటుంబంలో పుట్టి కష్టనష్ట సుఖ దుఃఖాలు అనుభవించిన వాడినని తెలిపారు. పెద్దపల్లిలో స్థానికేతరులను తరిమికొట్టాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. పెద్దపల్లిని అభివృద్ధి చేయడానికి తనకు విజన్ ఉందని, కాని వెంకటస్వామి కుటుంబానికి విజన్ లేదని అన్నారు